
3 లో..

**అద్దెకు కియా కార్లు**

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక



3 లో..

**గోల్డ్‌మాన్ శాక్స్ సిబ్బందిపై వేటు**

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, మంగళవారం 03-09-2024 సంపుటి : 15 సంచిక : 74, పేజీలు 12 వెల : 4/-

# వరదతో రాష్ట్రంలో భారీ నష్టం

- రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా
- పంట నష్టం వివరాలపై ఆరా
- సూర్యాపేటకు తక్షణ సాయం కింద 5 కోట్లు
- సూర్యాపేటలో వరదనష్టంపై సమీక్ష
- వరదలపై కేంద్రానికి వివరించామని సీఎం రేవంత్ వెల్లడి



సూర్యాపేట, నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలో రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణమే కేంద్రం రూ. 2 వేల కోట్లు కేటాయించాలని కోరామని పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు.ఖమ్మం జిల్లాకు వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. సూర్యాపేట జిల్లాలో కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. నష్టానికి సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టంపైన ముఖ్యమంత్రి ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరినట్లు సీఎం తెలిపారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ. 50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ. 10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం ప్రకటించారు. సూర్యాపేట కలెక్టర్‌కు తక్షణ సాయంగా రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.



# నిండా మునిగారు.. రైతన్నలను ఆదుకోండి

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నారు సహాయక చర్యల కోసం ఆర్తిగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇంట్లో వరద నీరు, కంట్లో ఎడతెగని కన్నీరు.. వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని హరీష్ రావు ఎమోషనల్ ట్వీట్ చేశారు. ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు,కూల్చివేతలను ఆపి బాధితులను ఆదుకోవడం పై సంపూర్ణంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఇప్ప టికే తక్షణ సహాయ చర్యలు అందలేదని జనం తమ ఆవేదన, ఆగ్ర హాన్ని వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని, వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాను పునర్ధరించాల్సిన చోట వేగంగా చర్యలు తీసుకోవాలని, ఆహారం నీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.



# జాతీయ విపత్తుగా పరిగణించండి.. మోడీకి సీఎం లేఖ



హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వరదలను జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. వర్షాలతో రాష్ట్రం తీవ్రంగా ప్రభావితమైందని, తక్షణమే కేంద్రం సాయం అందించాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. వరద నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# 432 రైళ్లు రద్దు.. 140 రైళ్ల దారి మళ్లింపు..



హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ, ఏపీలో వానలు, వరదల ప్రభావం రైళ్ల రాకపోకలపై పడింది. భారీ వర్షాలతో ఇప్పటి వరకు 432 రైళ్లు రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. దీంతోపాటు 140 రైళ్లు దారి మళ్లించగా, మరో 13 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు తెలిపింది. రద్దయినవాటిలో సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. కాగా, సోమవారం ఉదయం 96 రైళ్లను రద్దు చేసినట్లు వెల్లడించారు.

# బాధితులకు అండగా ఉంటాం

- క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగం
- నిర్విరామంగా పని చేస్తున్నది..
- తాము ప్రజల మధ్యలో ఉంటే..
- కేటీఆర్, హరీశ్ రావులు సోషల్ మీడియాకే పరిమితం
- బీఆర్ఎస్ నిర్వాకంతోనే ముంపులో హైదరాబాద్
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2వ పేజీ

వరదలు, వర్షాలతో తెలంగాణ ప్రజలు ఇక్కట్లు పడుతుంటే సహాయక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ ట్విట్టర్, సోషల్ మీడియాలకే కేటీఆర్, హరీష్ రావులు పరిమితమయ్యారని విమర్శించారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ఖమ్మం, మధిర ప్రాంతాల్లోని వరద ప్రాం తాలను ఆయన పర్యటించారు.. బాధితులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# 25 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే

- చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి
- ఇండ్లు కోల్పోయి, డ్యామేజ్? అయిన వారికి 5 లక్షలు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేటీఆర్

2వ పేజీ



రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేవలం ?5 లక్షలు నష్టపరిహారం ప్రకటించడం అన్యాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.






# రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ..

- సహాయ కార్యక్రమాలలో 10 టీమ్ లు
- ఇప్పటికే రంగంలోకి దిగిన 18 టీమ్ లు
- ప్రత్యేక విమానంలో చేరుకున్న స్పీడ్ బోట్లు
- సింగ్ నగర్, కృష్ణలంక ప్రాంతాలో బాధితులు తరలింపు
- పునరావాస శిబిరాలకు ముంపు ప్రాంత ప్రజలు
- రంగంలోకి హెలికాప్టర్‌లు ఆహార పొట్లాలు జారవిడుపు
- చంద్రబాబు స్వయంగా పర్యవేక్షణ .

2వ పేజీ

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విజయవాడకు చేరుకున్నాయి. తమిళనాడు నుంచి 3, పంజాబ్ నుంచి 4, ఒడిశా నుంచి 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తప్పిన పెను ప్రమాదం

2వ పేజీ

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఖమ్మం జిల్లాను గత మూడు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలు ముంచెత్తాయి. నాన్ స్టాప్?గా వర్షం పడటంతో పాటు ఎగువ నుండి భారీగా వరద పొటెత్తడంతో ఖమ్మం జిల్లాలోని మున్నేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. మున్నేరు వాగు పొంగిపొర్లడంతో ఖమ్మంలోని పలు ప్రాంతాలు జలదిగ్భంధం అయ్యాయి.లో తట్టు ప్రాంతాలు జలమయం కాగా.. పలు కాలనీలు నీటమునిగాయి. వర్షాలు, వరదలకు ప్రజలు అల్లకల్లోలం అవుతుండటంతో మంత్రి పొంగులేటి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రూరల్ మండలం మున్నేరు పరివాహక ప్రాంతంలోని నాయుడు పేట, జలగం నగర్, దానవాయిగూడెంలో వరద ఉధృతి కారణంగా నీట మునిగిన కాలనీల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి బైక్?పై తిరుగుతూ పర్యటించారు. ఈ క్రమంలో చిన్న అపశృతి చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు మంత్రి పొంగులేటి బైక్?పై నుండి కింద పడగా గేర్ రాడ్ కాలికి గుచ్చుకోవడంతో స్వల్ప గాయాలయ్యాయి.



# రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు.

**సహాయ కార్యక్రమాలలో 10 టీమ్ లు**

**ఇప్పటికే రంగంలోకి దిగిన 18 టీమ్ లు**

**ప్రత్యేక విమానంలో చేరుకున్న స్పీడ్ బోట్లు**

**సింగ్ నగర్, కృష్ణలంక ప్రాంతాలో బాధితులు తరలింపు**

**పునరావాస శిబిరాలకు ముంపు ప్రాంత ప్రజలు**


**రంగంలోకి హెలికాప్టర్లు ఆహార పొట్లాలు జారవిడుపు**

**చంద్రబాబు స్వయంగా పర్యవేక్షణ .**

**విజయవాడ: నీలగిరి వార్త ప్రతినిధి**



భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విజయవాడకు





చేరుకున్నాయి. తమిళనాడు నుంచి 3, పంజాబ్ నుంచి 4, ఒడిశా నుంచి 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. పవర్ బోట్లు, రెస్క్యూ పరికరాలతో వారు వచ్చారు. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లాలో సహాయక చర్యల్లో 8 ఎన్డీఆర్ఎఫ్, 10 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పాలు పంచుకుంటున్నాయి. ఇప్పుడు దీనికి అదనంగా నేడు చేరుకున్న 10 టీమ్ లు రంగంలోకి దిగాయి.. ఇక వాయుమార్గం ద్వారా సహాయక చర్యల్లో హెలికాప్టర్లు పాల్గొంటున్నాయి. కేంద్రం 84 హెలికాప్టర్లు విజయవాడ పంపింది.. వచ్చిన వెంటనే హెలికాప్టర్ లు రంగంలోకి దిగాయి.. ముంపు ప్రాంతాలలోని చిక్కుకున్నప్రజలకు హెలికాప్టర్ ద్వారా ఆహార, మంచినీళ్లు జారవిడుస్తున్నాయి..

**ఫలించిన చంద్రబాబు మంత్రాంగం..**

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నం ఫలించింది. కేంద్రంతో నేరుగా సంప్రదింపులు జరపడంతో విజయవాడకు పవర్ బోట్స్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. దీంతో వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడకు కేంద్రం బోట్స్‌ను పంపించింది. మరోవైపు లుధియానా నుంచి ఆర్మీ విమానంలో గన్నవరం విమానాశ్రయానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. అక్కడి నుంచి ఆర్మీ హెలికాప్టర్‌లో బొట్లతో విజయవాడ వరద ప్రాంతాల్లోకి వెళ్లాయి. సుమారు 100 మందితో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విజయవాడకు చేరుకున్నాయి. బోట్స్ ద్వారా సింగ్ నగర్ ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున బోట్స్ రావడంతో ఇళ్ల నుంచి బాధితులను బయటకు తెచ్చే పనులను వేగవంతంచేయడం జరిగింది. పునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా ఇవ్వాలని సీఎం సూచించారు. పాల ప్యాకెట్లు, ఆహారం, నీళ్ళ బాటిల్స్‌ను ప్రభుత్వం అందిస్తోంది. ప్రైవేటు హొటల్స్, దుర్గ గుడి, అక్షయ పాత్రల ద్వారా ప్రభుత్వం ఆహారం సమకూర్చుతోంది. మరోవైపు శేష సాయి కల్యాణ మండపంలో లక్షల మంది వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ హొటల్స్ రంగం, విజయవాడ హొటల్స్ ఫుడ్ తయారు చేస్తున్నాయి. లక్ష మందికి టిఫిన్.. లక్ష మందికి భోజనాన్ని హొటల్స్ యంత్రాంగం అందిస్తోంది.ముంపు ప్రాంతాల్లో మరోసారి పర్యటనతో సహాయక చర్యలను చంద్రబాబు పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి నిరంతర సమీక్షలు, మానిటరింగ్ సత్ఫలితాన్నిస్తున్నాయి. చంద్రబాబు సూచనలతో అధికార యంత్రాంగం సైతం చురుకుగా పనులు నిర్వర్తిస్తోంది. నిరంతర పర్యవేక్షణతో ఉదయం వరకూ ఆహారం సిద్ధం చేసి అధికారులు పంపిణీ చేస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

**క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగం**

**నిర్విరామంగా పని చేస్తున్నది..**

**తాము ప్రజల మధ్యలో ఉంటే..**

**కేటీఆర్, హరీశ్ రావులు సోషల్ మీడియాకే పరిమితం**

**బీఆర్ఎస్ నిర్వాకంతోనే ముంపులో హైదరాబాద్**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి**

వరదలు, వర్షాలతో తెలంగాణ ప్రజలు ఇక్కట్లు పడుతుంటే సహాయక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ ట్విట్టర్, సోషల్ మీడియాలకే కేటీ ఆర్, హరీష్ రావులు పరిమితమయ్యారని విమర్శించారు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క.. ఖమ్మం, మధిర ప్రాంతాల్లోని వరద ప్రాంతాలను ఆయన పర్యటించారు.. బాధితులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు..అనంతరం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ వరదలు రాగానే ప్రజల్లోనే వున్నామని, సహా య చర్యలను అందించామన్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో ప్రభుత్వం కీలకంగా పనిచేసిందని, గతంలో చిన్న వర్షం వస్తే హైదరాబాద్ లో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసే వారని ఆయన అన్నారు. ఇప్పుడు హైదరబాద్ ను అద్భుతంగా తయారు చేస్తున్నామని, నష్టాన్ని అంచనా వేస్తున్నామ న్నారు. ప్రజల వద్దకు వస్తే ప్రజలు తిరగబడతారని అదే సోషల్ మీడియాలో అయితే ఏదైనా చెప్పే అవకాశం ఉండటంతో వారు సోషల్ మీడియాకే పరిమితం అయ్యారని విమర్శించారు. అధికారులు కూడా మనుషులే అని రేయింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి అభినందిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను మర్చిపోయారని, తమది గడీల పాలన కాదని, మేము గడీలకు పరిమితం కాలేదన్నారు భట్టి.

## 25 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే

**చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి**

**ఇండ్లు కోల్పోయి, డ్యామేజ్? అయిన వారికి 5 లక్షలు**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేటీఆర్**

**హైదరాబాద్?: నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేవలం ?5 లక్షలు నష్టపరిహారం ప్రకటించడం అన్యాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ? 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డినే వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ?25 లక్షలు పరిహారం అందిస్తామని చెప్పారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ?25 లక్షలు పరిహారం ప్రకటించండి. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉంది. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే అంతకన్నా మోసం మరొకటి ఉండదు, ముఖ్యమంత్రి గారు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రజలను కాపాడడమే తక్షణ కర్తవ్యం

**క్షేత్రస్థాయిలో సిఎం, మంత్రుల పర్యవేక్షణ**

**మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**

**విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి**

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి పరిమితులు లేకుండా ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. విజయవాడలో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం ఇక్కడే ఉంచి పర్యవేక్షిస్తున్నారన్నారు. ఒక మంత్రికి రెండు డివిజన్లు చొప్పున సమన్వయ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. విజయవాడలో పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి లోకేశ్ ఉండి సమన్వయం చేస్తున్నారన్నారు. ఊహించనిస్థాయిలో వరద వచ్చింది. గత ఐదేళ్లలో కాలువల్లో పూడికలు తీయకపోవడం, నదిలో కలిసే మార్గాలన్నీ మూసుకుపోయినా నిర్లక్ష్యంగా ఉండటంతో ఈ పరిస్థితి వచ్చింది. వరద ఉద్ధృతి తగ్గించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. బాధితులకు సంబంధించిన ఆహార సరఫరా, సహాయ, పునరావాస కార్యక్రమాలకు షరతులు, నిబంధనలు అడ్డురాకూడదని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర హోంమంత్రితోనూ ఆయన మాట్లాడారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్‌తో సమన్వయం చేస్తున్నారు. ప్రభుత్వం తమ బాధ్యతను మించి పనిచేసే లక్ష్యంతో ముందుకెళ్తోంది‘ అని పయ్యావుల కేశవ్ అన్నారు.

## అర్ధరాత్రి బాధితులకు బాసట

**ఆహారం అందిస్తూ భరోసా ఇచ్చిన అనిత**

**అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్‌ను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాలకు గ్రామాలు, రోడ్లు.. వాగులు, నదులను తలపిస్తున్నాయి. ఎక్కడ చూసినా నీట మునిగిన ఇళ్లే కనిపిస్తున్నాయి. ప్రజలు నానావస్థలు పడుతూ బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే బాధితులను రక్షించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. వరద బాధితులను అండగా నిలిచేందుకు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రణాళికలు రచించి వాటిని పక్కాగా అమలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు రాత్రంతా వరదముంపు ప్రాంతాల్లో పర్యటించగా.. ఆయనతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం బాధితులకు అండగా నిలిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆదివారం అర్ధరాత్రి సమయంలో విజయవాడలోని బుడమేరు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. రాత్రి మె?త్తం పర్యటిస్తూ వరదల్లో చిక్కుకుని ఆకలితో అలమటిస్తున్న వందలాది మంది ప్రజలకు దగ్గరుండి మరీ ఆహారాన్ని పంపిణీ చేసే పనులను నిరంతరం పరిశీలించారు. ఐఏఎస్ అధికారులు సిద్ధార్థ్ జైన్, వీరపాండ్యన్ వంటి అధికారులతో చర్చలు జరిపి ఆహారాన్ని బాధితుల వద్దకు చేర్చేందుకు కృషి చేశారు. ఆహార పొట్లాల్లో భోజనం, తాగునీరు సహా అన్ని ఉండేలా సమకూరుస్తున్నారా లేదా అని హోంమంత్రి స్వయంగా పర్యవేక్షించారు. సహచర మంత్రి కొల్లు రవీంద్రతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి ఇచ్చిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహించారు. ఏ ఒక్కరూ ఆకలితో లేకుండా చూడాలంటూ అధికారులను ఎప్పటికప్పుడు ఆదేశిస్తూ బాధితుల వద్దకు ఆటోలలో ఆహారాన్ని తరలించారు.



# భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టులకు జలకళ

## నిండుకుండల్లా మారిన పలు జలాశయాలు

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**



బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా ప్రాజెక్టులకు వరదనీరు పోటెత్తుతోంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరదనీటితో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. దీంతో ప్రాజెక్టుల వద్ద జలకళ సంతరించుకుంది. పెద్దఎత్తున వరదనీరు పోటెత్తడంతో పలు ప్రాజెక్టుల గేట్లను ఎత్తి అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు పరవళ్ళు తొక్కుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ఉభయ నదులు ఉగ్రరూపం దాల్చాయి. తెలంగాణతో పాటు అటు మహారాష్ట్ర, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నదీ ప్రవాహం పుష్కరఘాట్ ల మెట్లను తాకుతూ వెళ్తోంది. త్రివేణీ సంగమం వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కాళేశ్వరం త్రివేణి సంగమం పుష్కర ఘాట్లను తాకుతూ 7.530 మీటర్ల మేర వరద ప్రవాహం కొనసాగుతుంది. అటు, కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్మీ మేడిగడ్డ బ్యారేజ్ కి 3,51,970క్యూసెక్కుల వరద ప్రవాహం రాగ, అంతే స్థాయిలో 85 గేట్ల ద్వారా అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. పెద్దఎత్తున వరదనీరు చేరడంతో ప్రాజెక్టు 26గేట్లు ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 5,42,279క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు కాగా.. ప్రస్తుతం 587.20అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 312టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 305.62టీఎంసీలు చేరింది. నల్గొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్ ఎ÷-లో 15,783క్యూసెక్కులు కాగా.. ప్రాజెక్టు నాలుగు గేట్లు 4అడుగుల మేర ఎత్తి 10,025క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.46టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 3.805టీఎంసీలకు చేరింది. అలాగే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645అడుగులు కాగా.. ప్రస్తుతం 642.45అడుగులకు చేరుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నది 27.3 అడుగుల మేర ప్రవహిస్తోంది. తాలిపేరు ప్రాజెక్ట్ 25గేట్లు ఎత్తి 33,175క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్ ఎ÷-లో 31,537క్యూసెక్కులుగా ఉంది.నిర్మల్ జిల్లాలోని స్వర్ణ ప్రాజెక్టుకు 9,000క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు 2గేట్లు ఎత్తి 10వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,183అడుగులు కాగా ప్రస్తుతం 1,183అడుగులకు చేరుకుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు వరదనీరు భారీగా చేరుతోంది. ఇన్ ఎ÷-లో 3.75లక్షల క్యూసెక్కులు కాగా.. ప్రాజెక్టు 45గేట్లు ఎత్తి 4.10లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 9.657టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 7.952టీఎంసీలకు చేరుకుంది. అలాగే పూర్తిస్థాయి నీటిమట్టం 318.516మీటర్లు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 317.660మీటర్లకు చేరుకుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని మరో ప్రాజెక్టు కోయిల్ సాగర్. ఈ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్ ఎ÷-లో 18వేల క్యూసెక్కులు కాగా.. 5గేట్లు ఎత్తి 10,500క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2.270టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 1.008టీఎంసీలకు చేరుకుంది. మంచిర్యాల జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వస్తోంది. ఇన్ ఫ్లో 5.8లక్షల క్యూసెక్కులు కాగా.. ప్రాజెక్టు 30గేట్లు ఎత్తి 5లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 20.175టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 18.8139టీఎంసీలకు చేరుకుంది. దీంతో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరుతోంది. ప్రాజెక్టు ఇన్ఎ÷-లో 1.31లక్షల క్యూసెక్కులు ఉండగా.. 18గేట్లు ఎత్తి 2.19లక్షల క్యూసెక్కులు దిగువకు విడిచిపెడుతున్నారు. పూర్తి సామర్థ్యం 700అడుగులు కాగా.. ప్రస్తుతం 692.900అడుగులకు చేరుకుంది. కొమురం భీం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 34,500క్యూసెక్కులుగా ఉండగా.. 5గేట్లు ఎత్తి 43,800క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో భారీగా నష్టం

**వరదలతో పలు ప్రాంతాల్లో సహాయక చర్యలు**

**అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క**

**మహబూబాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి**

భారీ వర్షాలు రాష్ట్ర ప్రజానీకాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికారులను అడిగి మంత్రులు తమ తమ నియోజకవర్గాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో భాగంగా మహబూబాబాద్ ఆర్ఎన్‌బీ గెస్ట్ హౌస్‌లో వివిధ శాఖల అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వర్షాల ప్రభావం వల్ల రైతులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు, వాగులు ప్రమాద స్థాయిలో ఉండడం వల్లన ప్రజలు అటు వైపు వెళ్ళకుండా పోలీసుల బందోబస్త్ నిర్వహించాలన్నారు. మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం, రాళ్ళు వాగు ప్రమాదంపై మంత్రి ఆరా తీశారు. ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సూధీర్ రాంనాథ్ కేకన్‌లకు ఆదేశాలు జారీ చేశారు మంత్రి సీతక్క. మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న అధికారులు అందరు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సంబంధిత అధికారులు త్వరగా సర్వే చేసి రిపోర్ట్ అందజేయాలన్నారు. వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహబూబాబాద్ సమీపంలోని అయోధ్య గ్రామంలో చెరువు కట్ట తెగింది.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# క్షమాపణ

జీవితంలో కొన్నిసార్లు తప్పులు, పొరబాట్లు సహజం. పశ్చాత్తాపపడే సందర్భాలూ ఎదురవుతాయి. అలాంటప్పుడు మన పశ్చాత్తాపాన్ని వ్యక్తీకరించే శక్తివంతమైన సాధనం క్షమాపణ. ఎదుటివారితో మూర?ంగా ప్రవర్తించినప్పుడో, వారికి నష్టం కలిగించినప్పుడో పశ్చాత్తాపపడతాం%ౌ%క్షమాపణలు కోరతాం. ఆ క్షమాపణ హృదయపూర్వకంగా వుండాలి. ఆ భావన గుండె లోతుల్లోంచి రావాలి. కానీ, పదేపదే తప్పులు చేస్తూ క్షమాపణలు కోరుతుంటే, దానికి విలువ, నమ్మకం వుండవు. 'క్షమాపణ అంటే-కొత్త ఆరంభం కోసం మరొక అవకాశం' అంటారు దక్షిణాఫ్రికా ఆంగ్లికన్ బిషప్ డెస్మండ్ టుటు. నమ్మకం దారుణంగా దెబ్బతిన్న చోట క్షమాపణకు అర్థం వుండదు. 'అతిగా క్షమాపణలు చెప్పడం నాయకుల నిజాయితీని ప్రశ్నార్థకం చేస్తుంది' అంటారు ఐరిస్ సాఫ్ట్‌వేర్ సంస్థ యజమాని శరద్



వర్మ.ప్రధాని నరేంద్రమోడీ శివాజీ విగ్రహాన్ని ప్రారంభించిన తొమ్మిది నెలల్లోనే కూలిపోయిన ఉదంతంపై క్షమాపణలు చెప్పారు. అదే సందర్భంలో%ౌ%కొంతమంది వీర సావర్కర్‌ను సైతం అవమానిస్తూ వుంటారని, అందుకు వారు క్షమాపణలు మాత్రం కోరరు' అని విమర్శించారు. సావర్కర్‌ను స్వాతంత్ర్య సమరయోధుల జాబితాలో నిలపాలన్న ఆయన తాపత్రయం, నేను కాబట్టి క్షమాపణలు చెప్పాను అన్న అతిశయం కనిపిస్తోంది తప్ప పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పినట్లుగా లేదు. గతేడాది ఎన్నికల ముందు హడావుడిగా శివాజీ విగ్రహం పెట్టి లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. మళ్లీ ఇప్పుడు మహారాష్ట్రతో సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు రాబోతున్న సమయంలో విగ్రహం కూలిపోవడంతో తప్పనిసరై క్షమాపణలు చెప్పినట్లుగా కనిపిస్తోంది. గతంలోను పలుమార్లు క్షమాపణలు చెప్పిన సందర్భాలున్నాయి. రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిన సందర్భంలో 'రైతులను ఒప్పించలేకపోయాను క్షమించండి' అంటూ ఆ చట్టాలను విరమించుకున్నారు.

కాని, వాటి సారాంశాన్ని దొడ్డిదారిన అమలుకు పూనుకుంటున్నారు. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ విధించినందుకు క్షమాపణలు కోరారు. ఢిల్లీలో జరిగిన జి-20 సదస్సు వల్ల అక్కడి ప్రజలకు ఇబ్బంది కలిగిందని క్షమాపణలు కోరారు. ప్రజలకు జరిగిన నష్టానికి ఏనాడూ క్షమాపణలు చెప్పని మోడీ%ౌ%ఇప్పుడు చెప్పడం మొసలి కన్నీరులా కనిపిస్తున్నది. నిజానికి మోడీ క్షమాపణలు చెప్పాల్సి వస్తే%ౌ% చాలా వాటికి చెప్పాలి. ఆరడుగుల శివాజీ విగ్రహానికి మాత్రమే అనుమతి వుంటే, 35 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి, రూ.2.44 కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఢిల్లీ చుట్టూ వేలాది రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నెలల తరబడి ఆందోళన చేసినా 'రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి'లా మౌనంగానే వున్నారే తప్ప ఒక్క మాటా పలకలేదు. నోట్ల రద్దు వల్ల దేశ ప్రజలంతా ఇబ్బందులు పడ్డారు. అనేకమంది చనిపోయారు. మణిపూర్‌లో మారణహోమం జరుగుతున్నా, మహిళను వివస్త్రను చేసి రోడ్డుపై పరుగులెత్తించారు. మైనారిటీలపై అనేక మూకదాడులు జరిగినా, 'లైంగిక వేధింపులకు గురవుతున్నాం..కాపాడండని రెజ్లర్లు నిరసన దీక్ష చేసినా%ౌ% నిర్భయ నుంచి కోల్‌కతాలో జరిగిన అభయ ఘటన వరకు మోడీ చాలా వాటికి క్షమాపణలు చెప్పాలి.మన ప్రవర్తన తప్పు అని గ్రహించినప్పుడు పశ్చాత్తాపపడటం, క్షమాపణ చెప్పడం నిజాయితీకి నిదర్శనం. తప్పు చేసినప్పుడు క్షమాపణ చెప్పడం నేర్చుకోవడం, అతిగా క్షమాపణ చెప్పడం మానుకోవడం నాయకత్వ లక్షణాన్ని మెరుగు పరుస్తుంది. అంతేగాని, జవాబుదారీ తనాన్ని విస్మరించేదిగా వుండకూడదు. 'తప్పు చేస్తున్న వాళ్ల చరిత్రలు పవిత్రమైతే, తప్పు చెల్లించేందుకేబాధా లేదు' అంటారు రచయిత సాధు సుబ్రహ్మణ్య శర్మ. ఏ రంగంలోనైనా పొరబాటు నిర్ణయం తీసుకున్నప్పుడు హృదయపూర్వకంగా క్షమాపణలు చెప్పడం అంటే బాధ్యతాయుతమైన నాయకత్వ పటిమను నిరూపిస్తుంది. చిత్తశుద్ధి లోపించినప్పుడు ఒకే మాట ఎన్నిసార్లు చెప్పినా%ౌ% దానికి విలువ వుండదు.

## అద్దెకు కియా కార్లు



హైదరాబాద్ :

తమ కార్లను కొనుగోలు చేయకుండా అద్దెకు పొందే సౌలభ్యాన్ని కియా కార్స్ అందుబాటులోకి తెచ్చింది. ఇందుకోసం ఎఎల్‌డి ఆటోమోటివ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. దేశంలోని హైదరాబాద్ సహా 14 నగరాల్లో కియా సబ్‌స్రైబ్ పేరుతో ఈ సేవలను ప్రారంభించింది. 12-36 నెలల వ్యవధికి కార్లను అద్దెకు తీసుకోవాల్సి ఉంటుంది. సోనెట్‌కు నెలకు రూ.19,999, సెల్టోస్‌కు రూ.23,999, కారెన్స్‌కు రూ.24,999కు చొప్పున వసూలు చేయనున్నట్లు కియా ఇండియా ఉన్నతాధికారి హర్దీప్ సింగ్ బ్రార్ పేర్కొన్నారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా అద్దె సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు.

## నవ్వుతోనూ చెల్లింపులు : ఫెడరల్ బ్యాంక్ వెల్లడి

హైదారబాద్ :

భారతదేశంలో తొలిసారిగా ఫేషియల్ పేమెంట్ సిస్టం స్మైల్ పేను ఆవిష్కరించినట్లు ఫెడరల్ బ్యాంక్ తెలిపింది. యుపిఐ చెల్లింపులకు వినూత్నమైన ఫేషియల్ ఆథెంటికేషన్ టెక్నాలజీతో కెమెరా వైపు చూసి నవ్వితే చాలు.. లావాదేవీ ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తవుతుందని తెలిపింది. భీమ్ ఆధార్ పే ఆధారంగా ఈ టెక్నాలజీ ఉంటుంటుందని వెల్లడించింది. దీన్ని తొలుత పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించినట్లు ఫెడరల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాలినీ వారియర్ తెలిపారు.




# ప్రభుత్వ వ్యయం తగ్గడంతోనే మందగింపు

## జిడిపి పతనంపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత

న్యూఢిల్లీ :

ప్రభుత్వ వ్యయాలు తగ్గడం ద్వారానే జిడిపి మందగించిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గరవ్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత వృద్ధి రేటు 6.7 శాతానికి పరిమితమై 15 నెలల కనిష్టానికి పడిపోవడానికి సార్వత్రిక ఎన్నికల వేళ ప్రభుత్వ వ్యయాలు తగ్గడమేనని పేర్కొన్నారు. శనివారం ఓ కార్యక్రమంలో శక్తికాంత మాట్లాడుతూ.. తొలి త్రైమాసికంలో భారత్ 7.1 శాతం వృద్ధి సాధించనుందని ఆర్‌బిఐ తొలుత అంచనా వేసిందన్నారు. దీనికి భిన్నంగా కేంద్ర గణంకాల శాఖ కార్యాలయం 6.7 శాతం వృద్ధిని ప్రకటించిందన్నారు.




వినియోగం, పెట్టుబడులు, తయారీ, సేవలు, నిర్మాణం వంటి రంగాలు జిడిపి వృద్ధికి ప్రధాన శోధకాలుగా ఉన్నాయన్నారు కాగా.. కేవలం రెండు అంశాలు మాత్రమే వృద్ధి రేటును కొద్దిగా తగ్గించాయన్నారు. అవి ప్రభుత్వ (కేంద్ర మరియు రాష్ట్ర) వ్యయం, వ్యవసాయం అని శక్తికాంత ఎత్తి చూపారు. మొదటి త్రైమాసికంలో ప్రభుత్వ వ్యయం తక్కువగా ఉందని, బహుశా ఎన్నికలు, ఎన్నికల సంఘం మోడల్ ప్రవర్తనా నియమావళిని అమలు చేయడం వల్ల కావచ్చునని పేర్కొన్నారు. "రాబోయే త్రైమాసికాల్లో ప్రభుత్వ వ్యయం పెరుగుతుందని, వృద్ధికి అవసరమైన మద్దతును అందిస్తామని మేము ఆశిస్తున్నాము. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వ్యవసాయ రంగం దాదాపు 2 శాతం కనిష్ట వృద్ధి రేటును నమోదు చేసింది. దేశంలో కొన్ని ప్రాంతాలు మినహా రుతుపవనాలు చాలా బాగా ఉన్నాయి. దీంతో వ్యవసాయ రంగం పట్ల ప్రతి ఒక్కరూ ఆశాజనకంగా, సానుకూలంగా ఉన్నారు." అని శక్తికాంత తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో 2024-25లో 7.2 శాతం వార్షిక వృద్ధి రేటు సాకారం కానుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# రియల్‌మీ 13 సిరీస్ 5జి విడుదల

న్యూఢిల్లీ :

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీదారు రియల్‌మీ భారత్‌లో కొత్తగా రియల్‌మీ 13 సిరీస్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. 5జితో మద్దతుతో దీన్ని అందిస్తుంది. 6.67 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో ఆవిష్కరించింది. 50ఎంపి సోనీ ఎల్‌వైటి600 మెయిన్ కెమెరా, 2ఎంపి మోకోక్రోమ్ సెన్సార్, 16ఎంపి సెల్ఫీ కెమెరా ఫీచర్లుగా ఉంది. రియల్‌మీ13 ప్లస్5జి ప్రారంభ వేరియంట్ 8జిబి, 128జిబి ధరను రూ.17,999గా ప్రకటించింది. ప్రస్తుతం ప్రీబుకింగ్స్ తెరిచినట్లు.. సెప్టెంబర్ 6 నుంచి డెలివరీలను ప్రారంభిస్తున్నట్లు పేర్కొంది.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

బిజినెస్..

## గోల్డ్‌మాన్ శాక్స్ సిబ్బందిపై వేటు




న్యూయార్క్:

ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ దిగ్గజం గోల్డ్‌మన్ శాక్స్ తమ ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధం అయ్యిందని సమాచారం. మొత్తం ఉద్యోగుల్లో 3 నుంచి 4 శాతం మందిని ఇంటికి పంపించడానికి ప్రక్రియను ప్రారంభించినట్లు రిపోర్టులు వస్తున్నాయి. సిబ్బంది వార్షిక పనితీరు సమీక్ష ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రానున్న కొన్ని వారాల్లో ఈ తొలగింపులు చోటు చేసుకోనున్నాయి. 1300 మందికి పైగా ఉద్యోగులపై వేటు పడనుందని అంచనా. అంతర్గతంగా ఈ ప్రక్రియ ప్రారంభమయ్యిందని.. కానీ ఆ సంస్థ అధికారికంగా ప్రకటించలేదని తెలుస్తోంది. ఈ ఏడాది జూన్30 నాటికి సంస్థలో 44,300 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

## బ్రెజిల్‌లో ఎక్స్ సేవలపై నిషేధం

బ్రెజిల్ :

సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ బిలియనీర్ యజమాని ఎలాన్‌మస్క్ దేశంలోని చట్టపరమైన తమ ప్రతినిధిని పేర్కొనడానికి నిరాకరించడంతో బ్రెజిల్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి అలెగ్జాండర్ డి మోరేస్ శుక్రవారం బ్రెజిల్‌లో ఎలోన్ మస్క్ నిర్వహించే ఎక్స్ ని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. దీంతో బ్రెజిల్‌లో ఎక్స్ సేవలను పూర్తిగా నిలిపివేస్తూ అక్కడి టెలికాం శాఖ చర్యలు తీసుకుంది. ఆ దేశ సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఆదేశాల మేరకు టెలికామ్ విభాగం ఈ చర్యలు తీసుకొన్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ తెలిపింది. దీంతో ఇక్కడి ప్రజలకు ఎక్స్‌లోకి లాగిన్ అవడం సాధ్యం కావడం లేదు. బ్రౌజర్‌ను రీలోడ్ చేసి లాగిన్ అవ్వండి అంటూ పదేపదే సందేశాలు కనిపిస్తున్నాయి.

### యాపిల్, గూగుల్‌కు 5 రోజుల గడువు

మరోవైపు టెక్ దిగ్గజాలైన యాపిల్, గూగుల్‌కు న్యాయమూర్తి మోరాసే ఐదు రోజుల గడువు విధించారు. ఈలోపే వాటి ఆండ్రాయిడ్, ఐవోఎస్ అప్లికేషన్ల నుంచి ఎక్స్‌ను తొలగించాలని సూచించారు. అంతేకాదు వీపీఎన్ సాయంతో వ్యక్తులు లేదా వ్యాపారసంస్థలు ఎక్స్‌లో లాగిన్ అయితే 5,000 డాలర్ల ఫైన్ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎక్స్ బ్రెజిల్‌లో న్యాయ ప్రతినిధిని ఏర్పాటు చేసేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని కోర్టు ఆదేశాల్లో పేర్కొంది.

# ఎర్రగొండపాలెంలో వైయస్ఆర్ వర్ధంతి కార్యక్రమం..



ఎర్రగొండపాలెం : నీలగిరి వార్త

ఉమ్మడి ఏపీ మాజీ సీఎంమహానేత వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం నాడు వైకాపా ఆధ్వర్యంలోఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి వైకాపా నేతలందరూ ముకుమ్మడిగా దివంగత నేతఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.డాక్టర్ వైయస్సార్ మరణించినా ఆరోగ్య శ్రీ ద్వారా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉంటారని వారు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్ రెడ్డి బాధ్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఏఎంసీ చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి,గ్రామ సర్పంచ్అరుణ భాయ్ ,జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, ఎంపీపీ డి కిరణ్ గౌడ,మాజీ ఎంపీపీ మూడమంచు బాల గురవయ్య,అధికార ప్రతినిధినరెడ్ల వెంకటరెడ్డి,ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జబీవుల్లా,బీసీ సెల్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు యాదవ్ ,గుమ్మా ఆంజనేయులు యాదవ్ , ఎస్టీ సెల్ నాయకులు రాములు నాయక్,ఎస్సీ సెల్ నాయకులు బమ్మోజీ బాలచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ స్ఫూర్తి దాత వైఎస్సార్ : ఎమ్మెల్యే తాటిపర్తి

ఎర్రగొండపాలెం : నీలగిరి వార్త





జనం హితం కోరేవారు జననేత..అలాంటి గొప్పవాళ్లు మంచి పనులతో జనం గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారు.అలాంటి మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి.జనం గుండెల్లో ఎప్పటికీ చెరగని స్థానం వైఎస్ఆర్ కే సొంతం అంటూ ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం నాడు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో దివంగత నేత,ఉమ్మడి ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి,పెట్టుబడులు ఇలా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డని కొనియాడారు.కానీ ఇప్పటి ప్రభుత్వాలు అప్పులకు ప్రాధాన్యత ఇస్తున్నాయని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు పునాదులు వేయడానికి వైఎస్సార్ అత్యధికంగా ఖర్చు చేశారన్నారు.పెన్షన్లు,ఆరోగ్య శ్రీ,ఇందిరమ్మ ఇళ్లు ఇవన్నీ వైఎస్సార్‌ను గుర్తు చేస్తాయన్నారు.వైఎస్సార్‌ను ఈ రాష్ట్రం,ఈ దేశం మరవదన్నారు. ఈ కార్యక్రమానికి 5 మండలాల కన్వీనర్లు,క్రియాశీలక నేతలు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగొండపాలెంలో ఘనంగా వేగినాటి వర్ధంతి...

**ఉత్సాహంగా పాల్గొన్న జనసేన,బిజెపి,తెలుగు తమ్ముళ్లు...**

**సభలు,రక్తదానాలు, అన్నదానాలు...**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెదేపా ఇన్చార్జి గుడూరి..**

ఎర్రగొండపాలెం : నీలగిరి వార్త

ఎర్రగొండపాలెం అభివృద్ధి ప్రదాత,మాజీ సమితి ప్రెసిడెంట్,స్వర్గీయ వేగినాటి కోటయ్య వర్ధంతి వేడుకలను తెదేపా ఆధ్వర్యంలో ఆయన కుమారుడు వేగినాటి శ్రీనివాసులు నేతృత్వంలో ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జ్ గుడూరి ఎరిక్షణ్ బాబు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా వేగినాటి కోటయ్యవిగ్రహాలకు,చిత్రపటాలకు పూలదండలు వేయడంతోపాటు పెద్దఎత్తున వర్ధంతి సభ నిర్వహణతో పాటుగా, రక్తదానం,అన్నదానం వంటి మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరిక్షణ్ బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి వేగినాటి కోటయ్య వర్ధంతి వేడుకలును చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితాలను ప్రసాదించడమే కాకుండా మరికొందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడంలో వేగినాటి కోటయ్య సిద్ధహస్తులన్నారు. ఈనాడు ఎర్రగొండపాలెం లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం భవన నిర్మాణాలకు స్థల దాతలుగా ఎందరినో ఒప్పించి ఎర్రగొండపాలెం అభివృద్ధిలో మరచిపోలేని చెరగని ముద్ర వేగినాటి కోటయ్య పేరు చిరస్మనీయం అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.ఈ కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు చౌదరి,మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు చౌదరి,మాజీ ఎంపీపీ ఎం సి హెచ్ మంత్రునాయక్,మాజీ ఏఎంసీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు చౌదరి, మాజీ కన్వీనర్ షేక్ జిలాని, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,కాపు సంక్షేమ సంఘం నాయకులు తోట మహేష్ నాయుడు,తెలుగు యువత నాయకులు మూడమంచు శ్రీనివాసులు యాదవ్ ,పంచాయతీ వార్డు మెంబర్ చేదురి కిషోర్ బాబు, త్రిపురాంతకం బాల త్రిపుర సుందరి దేవి ఆలయం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గోళ్ళ సుబ్బారావు,ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త మాసు సుబ్రహ్మణ్యం,మాజీ సర్పంచి కంచర్ల సత్యనారాయణ గౌడ్,పట్టణ అధ్యక్షులు,పట్టణ ప్రధాన కార్యదర్శి,తెదేపానేతలు, జనసేన,బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.




# విశ్రాంతి కార్మికులు " ఇంటి "వారయ్యేనా?..

**స్వంత ఇంటి కల నెరవేరుతుందా ?..**

**డిల్లి సమావేశంతో చిగురిస్తున్న ఆశలు..**

విశ్రాంతి బొగ్గుగనీ కార్మికులు స్వంత ఇంటి వారు అయ్యే విధంగా బొగ్గు పరిశ్రమ యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఈ మేరకు ఇటీవల డిల్లి లోని కోల్ ఇండియా భవన్ స్కాప్ కార్యాలయం లో సబ్ కమిటీ సమావేశం అయ్యింది. దేశంలోని ఆయా బొగ్గు పరిశ్రమలో మిగులు క్వాటర్లను విశ్రాంతి ఉద్యోగులకు కేటాయించాలి అనే అంశం మీద సబ్ కమిటీ చర్చించింది. దీనితో విశ్రాంతి ఉద్యోగుల్లో ఆశలు చిగురించాయి. నిజానికి ఈ డిమాండ్ కొత్తది కాదుగత అనేక ఏళ్ళ నుంచి కార్మిక వర్గం నుంచి వినిపిస్తున్నది. మన సైనికులు దేశ భద్రత కోసం ప్రకృతి విపత్తులను తట్టుకుని ప్రాణాలను ఫణంగా పెట్టితే, బొగ్గు గని కార్మికులు దేశ సంపదైన నల్ల బంగారాన్ని వెలికి తీస్తూ దేశ పారిశ్రామిక పురోగతి కోసం ప్రాణాలను పణంగా పెట్టుతున్నారు. వాస్తవానికి చీకటి గయ్యారాలు, మృత్యువు గుహలు లాంటి బొగ్గు గనుల్లో కృత్రిమ గాలి, వెలుతురు, విష వాయుల మధ్య ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని పని చేయాల్సి ఉంటుంది. నిండు యవ్వనంతో గని కార్మికునిగా జీవితం ప్రారంభించి, ఉద్యోగ విరమణ ఎముకల గూడుతో చేస్తారు. ఇంతచేసిన విశ్రాంతి ఉద్యోగులకు స్వంత ఇల్లు లేక అద్దె కొంపల్లో జీవనం సాగిస్తు భవన నిర్మాణ కూలీలుగా, దినసరి కూలీ వాచ్ మెండ్లుగా బతుకులను వెళ్ళ దీస్తున్నారు. పైగా బొగ్గు గనీలో పనిచేసినందున ఏదో ఒక దీర్ఘ కాలిక వ్యాధితో బాధపడుతుంటారు..

**సింగరేణిలో పరిస్థితి..**

దేశ బొగ్గు పరిశ్రమ సంగతి అటుంచి సింగరేణి కార్మికుల పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుంది.1994 లో కంపనీ 12 వందల కోట్ల అప్పుతో బి ఐ ఫ్ ఆర్ పరిధిలోకి వెళితే కార్మికులు కష్ట పడి ఉత్పత్తి, ఉత్పాదక ను పెంచి కంపెనీని కాపాడుకున్నారు.12 వందల కోట్ల అప్పును తీర్చి 1999 నుంచి మిగులు లాభాల వైపు తీసుకచ్చారు. ఆ ఏడాది 121 కోట్ల లాభాలను ఆర్జించి ఈ లాభాల పరంపర ఇంకా కొనసాగుతూ నేడు 30 వేల కోట్ల టర్నోవర్, 3 వేల కోట్ల లాభాల్లో నడుస్తున్నది. అంతే కాకుండా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించారు. సకల జనుల సమ్మెలో బొగ్గు గని కార్మికులు పాల్గొన్న తదుపరి ఆ బొగ్గు శేగ డిల్లి పీఠానికి తగిలింది. తెలంగాణ సిద్ధించింది..

**విశ్రాంతికి కొల మానం ఏమిటి ?..**

ఐతే 135 యేండ్ల సింగరేణి చరిత్రలో ఎందరో రిటైర్ అయ్యారు. ముఖ్యంగా 1986 నుంచి 1989 వరకు అప్పటి ఛైర్మెన్ జి.పి రావు పరుగు పందెం ద్వారా వేలాది మందిని రిక్రూట్ చేసుకున్నారు. బదిలీ ఫిల్లర్లుగా, ఫ్లోటింగ్ బదిలీ ఫిల్లర్లుగా ఉద్యోగాల్లో చేరిన వారంతా నేడు వివిధ హోదాల్లో రిటైర్ అయ్యారు, ఇంకా అవుతున్నారు.అందుకే విశ్రాంతి కొలమానం ఏమిటి? ఎప్పటి నుంచి అనేది ప్రశ్న. కానీ ఎప్పటి నుంచి అమలు చేసిన ఇది ఒక మంచి పథకం అని చెప్పవచ్చు. అంతే కాకుండా ఈ పథకం సాధ్యమని చెప్పవచ్చు. ప్రస్తుతం కంపనీలో క్వాటర్లు, కార్మికుల సంఖ్యను గమనిస్తే అర్థం అవుతుంది.ఇవి కాకుండ సత్తుపల్లిలో మరో 643 గృహాలు నిర్మాణంలో ఉన్నాయి. ఇలా కంపనీలో మొత్తం (1.7.2024 వరకు) 41,500 మంది కార్మికులు



ఉంటే 53 వేల గృహాలు ఉన్నాయి. అదనంగా 12000 ఉన్నాయి. వీటిని విశ్రాంతి కార్మికులకు కేటాయిస్తే ప్రపంచ పారిశ్రామిక చరిత్రలో సింగరేణి నిలిచి పోతుంది.

పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713..

# నేటి యువతకు పవన్ కళ్యాణ్ నే ఆదర్శం : దామచర్ల

**పేదల పెన్నిధి పవన్ కళ్యాణ్ : మాగుంట**

**ఉజ్వల భవిష్యత్తు దిశగా జనసేన : షేక్ రియాజ్**

**త్రిముఖ పార్టీల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు...**

బ్యూరో ఇన్చార్జి (కె.యన్ .ఆర్ ): నీలగిరి వార్త





సోమవారం నాడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ గారి ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని సంతపేట మునిసిపల్ హై స్కూల్ లో రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం,కేక్ కటింగ్ మరియు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.అలానే కర్నూల్ రోడ్డు బ్రిడ్జి కింద డొక్కా సీతమ్మ వారి పేరు మీద 500 మందికి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి,ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత,ముఖ్య అతిథులుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రజలు మేలు కోరే నాయకుడు పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి నన్ను ముఖ్యఅతిథిగా పిలవడం చాలా ఆనందంగా ఉందని జన సైనికులకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.తదుపరి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పేద ప్రజల అభివృద్ధి కోరుకునే వ్యక్తి అని ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా అండగా ఉంటారని,అలాంటి నాయకుడు పుట్టినరోజున ఇలాంటి రక్తదానం,అన్నదానం, కార్యక్రమాలు చేయడం మంచి పరిణామం మన్నారు. చివరగా షేక్ రియాజ్ మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు మా అందరికీ పండగ లాంటిదని మా నాయకుడు బాటలో రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని జన సైనికులకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్,ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయి బాబా గారు,ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్,ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు,కళ్యాణ్ ముత్యాల,కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యులు బొందిల శ్రీదేవి,ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్,సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య మరియు ఒంగోలు నగర టీడీపీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరావు,సూపర్ బజార్ మాజీ ఛైర్మన్ తాత ప్రసాద్,తెలుగుదేశం నాయకులు బండారు మదన్,పసుపులేటి సునీత,కుసుమ కుమారి,బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు,కార్పొరేటర్స్ అంబూరి శ్రీను,రవి తేజ, పసుపులేటి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబానికి తక్షణమే రూ.10 వేల తక్షణసాయం

**ఇంటింటికి తిరిగి బాధితులకు నిత్యావసరాలు అందించాలి**

**మంత్రులతో కలసి ఖమ్మంలో సిఎం రేవంత్ పర్యటన**

ఖమ్మం,: నీలగిరి వార్త



వరదలకు నష్టపోయిన ప్రతీ కుటుంబానికి తక్షణమే రూ.10 వేల తక్షణ సాయం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వరద ప్రాంతాల్లో మంత్రులతో కలసి సిఎం రేంవత్ పర్యటించారు. భారీ వర్షాలకు అతాలకుతలం అయిన ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. పోలేపల్లిలో వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..మున్నేరు వరద వందలాది కుటుంబాల్లో విషాదం నింపిందన్నారు. వరదలో నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఇంటింటికి తిరిగి నిత్యవసర సరుకులు ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించారు. అధికారులు ఇంటింటికి తిరిగి నష్టం అంచనా వేస్తారని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు అండగా నిలవాలని సూచించారు సీఎం రేవంత్. రూ.650 కోట్లతో మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రాణ నష్టం వాటిల్లిన కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎం. మిమ్మల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం కదిలివచ్చిందన్నారు. నష్టపోయిన బాధితులను సంపూర్ణంగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం దగ్గర వరద ఉధృతితో ఖమ్మం – సూర్యపేట జాతీయ రహదారిపై కొట్టుకపోయిన బ్రిడ్జిని సిఎం పరిశీలించారు.అలాగే పాలేరు రిజర్వాయర్ ను పరిశీలించారు. రాత్రి సీఎం రేవంత్ ఖమ్మంలోనే బస చేయనున్నారు. భారీ వర్షాలకు ఉదయం పాలేరు బ్రిడ్జి తెగిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ఏపీ తెలంగాణ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మరో వైపు వరద ప్రభావిత మృతులకు ఎక్స్ గ్రేషియా 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్న ప్రకటించారు. వరదలకు ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వానలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రం, మణగూరు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. శనివారం నుంచి కురుస్తున్న వర్షాలతో ఆదివారం ఖమ్మం నగరంలోని పలు కాలనీల్లోకి వరద నీరు చేరింది. మున్నేరును ఆనుకున్న లోతట్టు కాలనీలతో పాటు, లకారం చెరువును ఆనుకొని ఉన్న కాలనీల్లోకి కూడా వరద నీరు చేరింది. నగరంలోని కవిరాజ్ నాగర్, నయాబజార్,



ప్రకాశ్ నగర్ చఎ÷–టా ప్రాంతాల్లో ఇండ్లలోకి నీళ్లు వచ్చాయి. నగరంలోని పలు కాలనీల నుంచి లకారం చెర్వులోకి వెళ్లే నాలాలను కబ్జా చేసి, నిర్మాణాలు చేపట్టడంతో వరద నీరంతా కాలనీల్లోకి చేరింది. ఇందిరానగర్, కోర్టు పరిసర ప్రాంతాలతో పాటు కవిరాజ్ నగర్ ప్రధానంగా ముంపునకు గురయ్యాయి. ఆదివారం జిల్లా మొత్తం కలిపి సాయంత్రం 6 గంటల వరకు 269.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అత్యధికంగా బోనకల్ మండలంలో 43.8, చింతకానిలో 30.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లాలో వరద బాధితుల కోసం మొత్తం 39 పునరావాస సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 7,090 మంది ఆశ్రయం పొందుతున్నారు. వారికి ఉదయం టిఫిన్ తో పాటు భోజనం, ఇతర సౌకర్యాలను కల్పించినట్టు అధికారులు చెబుతున్నారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 03-09-2024



## రాళ్ళవాగులో ఇరుక్కున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల సిబ్బందిని రక్షించిన చెంచు గిరిజనులు





**నీలగిరి వార్తపెద్ద దోర్నాల:**
ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం లో నల్లమల అడవి ప్రాంతంలో వాయుగుండం ప్రభావం వలన కురిసిన భారీ వర్షాల కారణంగా రాళ్ళ వాగు ఉధృతంగా ప్రవహించడంతో, మర్రిపాలెం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల సిబ్బంది డ్యూటీ చేసి, తిరిగి ఇంటికి వస్తుండగా చింతల వద్ద రాళ్ల వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాళ్లవాగు లో మర్రిపాలెం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల సిబ్బంది రాళ్ల వాగులో ఇరుక్కుపోయారు.దీంతో సమాచారం అందిన వెంటనే చెంచు గిరిజనులు తాళ్లు, కర్రల సహాయంతో ఆశ్రమ పాఠశాల సిబ్బందిని రక్షించారు.

## పెద్ద బొమ్మలాపురం గండి చెరువు నిండి అలుగుపడుతున్నది





**నీలగిరి వార్త పెద్దదోర్నాల:**
ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం లో నల్లమల అడవి ప్రాంతంలో గత రెండు రోజుల నుండి వాయుగుండం ప్రభావం వలన భారీ వర్షాల కారణంగా రాళ్లవాగు ఉధృతంగా ప్రవహించడంతో పెద్ద బొమ్మలాపురం గండి చెరువుకు భారీ గా వరద నీరు చేరడంతో గండి చెరువు నిండి అలుగు పారుతున్నది. దీంతో పెద్ద బొమ్మలాపురం గ్రామ ప్రజలు, తమ్మడపల్లె గ్రామ ప్రజలు, స్థానికవరం, తదితర గ్రామాల లో ఉన్న వ్యవసాయ బోర్లకు నీరు పుష్కలంగా వస్తాయని గ్రామ రైతులు ప్రజలు ఆనందంతో ఉన్నారు. పంటలు బాగా పండుతాయి అని ఆయా గ్రామ ప్రజలు సంతోషం తో ఉన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.



**నీలగిరి వార్త పెద్ద దోర్నాల:**
మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లో జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. జన్మదిన వేడుకలు,జనసేన మండల కన్వీనర్ కేతి. వెంకట మోహన్ మురళి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. నటరాజ్ సెంటర్లో జన్మదిన కేకును కటింగ్ చేసి, దోర్నాల ప్రభుత్వ వైశాలలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. వైద్యశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా పెద్ద దోర్నాల అటవీశాఖ రేంజ్ అధికారి, విశ్వేశ్వర రావు,కలిసి మొక్కలను నాటారు. దోర్నాల టిడిపి మండల కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి.,టిడిపి మండల మాజీ కన్వీనర్ అంబటి.వీరారెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి, జనసేన మండల పార్టీ కన్వీనర్.కేతి. వెంకట మోహన్ మురళి,దొడ్డ శేషాద్రి, ఈదర.మల్లయ్య,వై దాసయ్య, నాగేళ్ల. సత్యనారాయణ,కే. సుబ్బారెడ్డి,పండు,చిన్న వెంకటేశ్వర్లు( చంటి). టిడిపి నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాసుపత్రిలో చినుకు పడితే చిత్తడే చిత్తడే


**గత ప్రభుత్వం మండల ప్రభుత్వ ఆసుపత్రి పట్టించుకున్న పాపాన పోలే**


**కుమ్మరిగూడ మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ**









**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్**
ప్రజల ప్రాణాలు కాపాడవలసిన ఆసుపత్రులు వానొచ్చిందంటే చాలు ప్రజలకు వైద్యం అందించేందుకు సౌకర్యం గా లేకుండా ఆస్పత్రి మొత్తం నీటిమయంగా మారుతుందని నవాబుపేట్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవవబుపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత ప్రభుత్వ హయాంలో నుంచి వాన వచ్చిం దంటే చాలు ఆసుపత్రి మొత్తం ఉరవడంతో ప్రజలకు చికిత్స చేయడానికి కూడా అనుకూలంగా లేకుండా నీటిమయంగా మారుతుందని ఆరోపించారు. వర్షం పడితే ఆస్పత్రిలో డస్ట్ బిన్ లకు వాడవలసిన డబ్బాలను పైకప్పు నుంచి కురిసే వర్షానికి నీటి తొట్టిగా వాడడం జరుగుతుందన్నారు. పది సంవత్సరాలు గత ప్రభుత్వం పరిపాలన చేసిన జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తే సరిపోదు మండలాలలో కూడా ఆసుపత్రి ప్రజల వైద్యం కోసం అనుకూలంగా ఉండే విధంగా చూ డవలసిన గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. ఒక రోగి హాస్పిటల్ తన ప్రాణాన్ని కాపాడుకోవడానికి వెళతాడు, కానీ మండల కేంద్రంలోని ఆస్పటల్ కు వర్షం పడినప్పుడు వ్యాధితో ఉన్నవారు ఆసుపత్రిని సందర్శిస్తే ఉన్న రోగమేమో కానీ హాస్పిటల్ లో నీరు నిలవడం ద్వారా నిలబడి ఉంటే కాళ్లు అన్ని తిమ్మిర్లు ఎక్కి వణుకు పుడుతుందని వ్యాధిగ్రస్తులు చెప్పారని ఆరోపించారు. ఆస్పత్రి అనేది ప్రజలకు అనుకూలమైన విధానంగా వైద్యం అందించేందుకు అన్ని వస తులు కలిగి ఉండే విధంగా నిర్మించవలసిన ఆసుపత్రిని గత ప్రభుత్వ కాలంలో ఇంత తతంగం జరుగుతున్న ఎందుకు పట్టించుకోలేరు అని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం ఆస్పత్రి డెవలప్మెంట్ కు వచ్చే డబ్బులు అన్ని ఎటు పోయినట్లు అని ప్రశ్నించారు. మండలాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి దుస్థితి నేను తలెత్తిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల కోసం వారి ఆరోగ్యం పట్ల మక్కువతో ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ అయ్యే ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచడం జరిగిందన్నారు.





ప్రకాశం జిల్లా దోర్నాల నుండి ఆత్మకూరు వైపు వెళ్ళే మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపివేశారు పోలీస్ లు. రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఘాట్ రోడ్డు లో కొండ చరియలు విరిగి పడుతాయని ముందస్తు చర్య ల్లో భాగంగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఆత్మకూరు వైపు నుండి దోర్నాల వైపు వాహనాలు రాకుండా అక్కడి పోలీస్ లు చర్యలు చేపట్టారు. గుంటూరు నుండి కర్నూలు వైపు వెళ్ళే వాహనాలను కుంట, గిద్దలూరు నంద్యాల వైపు దారి మళ్లించారు.

## స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు

**అర్పించిన సర్పంచి చిత్తూరి. హారిక,వైసిపి మండల కన్వీనర్,, గంట. రమణారెడ్డి,గుండా రెడ్డి.రమణారెడ్డి.**



**నీలగిరి వార్త పెద్ద దోర్నాల:**
మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్.వైయస్. రాజశేఖర్ రెడ్డి15 వ వర్ధంతి సందర్భంగా పెద్ద దోర్నాల, మేజర్ పంచాయతీ సర్పంచ్. చిత్తూరి.హారిక, మండల వైసీపీ కన్వీనర్ గంట. రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఎక్కంటి. వెంకటేశ్వర్ రెడ్డి, ఒంటేరు. రమణ, మాజీ సర్పంచ్ బొగ్గరపు. రమేష్, గుండారెడ్డి.రమణారెడ్డి ల ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల నటరాజ్ సెంటర్లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలు వేసి ఘనంగా సోమవారం నివాళులర్పించారు. సర్పంచ్ చిత్తూ రీ. హారిక, మండల వైసీపీ కన్వీనర్ గంట. రమణారెడ్డి లు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ఎన్నటికీ మరుపు రానివ్వని అన్నారు.ప్రజల గుండెల్లో నిలిచారన్నారు.అనంతరము ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు,బెడ్లు పంపించేశారు.ఈ కార్యక్రమంలో ఎక్కంటి. లింగారెడ్డి,మల్లారెడ్డి, డి. ధరగయ్య, సాదం. పిచ్చయ్య,అల్లు రాంభూపాల్ రెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు గోనావత్. లాల్ నాయక్, పల్ల. మల్లికార్జున,ఎం.వెంకటేశ్వర్లు, చిట్యాల.వెంకటేశ్వర రెడ్డి. వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



జహీరాబాద్, నీలగిరి వార్త న్యూస్

జహీరాబాద్ పట్టణ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌లో అంతర్జాతీయ చిరంజీవి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొక్కరు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చిరంజీవి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని మేము రక్తదానం, నేత్రదానం అవయవదానం గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఎచ్ ఐ వి ఎయిడ్స్ పేషంట్స్ కు ప్రతి నెల పౌష్టిక ఆహారం ఇస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డయాలసిస్ పేషంట్స్‌కు అన్ని విధాలా సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అను నిత్యం పేషంట్స్ కు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న బాలు, నవీన్, ఆరోగ్యమిత్ర నరసింహులుకు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బాలు, నవీన్, నరసింహ తయబ్, అఖిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంతోష్ కుటుంబంకు ప్రభుత్వ విప్ శ్రీనివాస్ పరామర్శ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం గాంధీనగర్‌కు చెందిన వద్లకొండ సంతోష్ క్యాన్సర్ వ్యాధితో చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్ నాయకులు తోట రాజు అబ్దుల్ రజాక్ కోయల్ కార్ మస్తాన్ వస్తాది కృష్ణ సూగురి నాగభూషణం, కోలకాని రాజు కొండా శేఖర్ ముంజ ఉమేందర్ తదితరులు ఉన్నారు.

## వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

పేదల పెన్నిధి, ఎన్నో సంక్షేమ పథకాలతో పేదల ప్రజల గుండెలలో నిలచిన, ఆరోగ్య శ్రీ ప్రధాత, ఫీజు రియంబర్స్మెంట్ తో ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లుగా ఇంజనీర్లుగా పోలీసులుగా తీర్చిన మహానుభావుడు, వ్యవసాయాన్ని పండగల మార్చిన రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షులు, టి యు ఎఫ్ ఐ డి సిచైర్మన్ చల్ల నరసింహ రెడ్డి . ముందు సీటీ సెంట్రల్ దగ్గర మహేష్ గౌడ్ , దానం నాగేందర్, రోహన్ రెడ్డి మొదలగు వారితో కలిసి పూల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. తదనంతరం రాష్ట్ర కార్యాలయంలో నివాళి అర్పించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కవిత బాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దేవగోని క్రిష్ణ,సీనియర్ నాయకులు కిసరి యాదిరెడ్డి ఎదుదొడ్ల సురేందర్ రెడ్డి విజయ్ వర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి,మురళి గౌడ్,సైదులు యాదవ్ పరశరం ,కుమార్, సంతోష్,మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నవబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రభావతి ఆనందం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



రోజు కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రభావతి ఆనందం తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ఎక్కువగా వృద్ధులు చిన్న పిల్లలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటది కాబట్టి వీలైనంత మటుకు బయటికి రాకుండా ఇంటిలోనే ఉండాలని అన్నారు. విద్యుత్ స్తంభాలను వర్షాకాలంలో ముట్టుకోకూడదని, రైతులు పంట పొలాల దగ్గర ఉన్న బోరు బావుల స్టార్టర్లనుకూడా తడిచేత్తో ముట్టుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటిమట్టం పెరిగిన వాగులను దాటకూడదని తెలిపారు.

## నక్షత్ర దీక్ష స్వామి మాల విరమణ చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి





భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ సెప్టెంబర్ 2:

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండలో సోమవారం రోజున 27 రోజుల నక్షత్ర మాల దీక్షను హుస్నాబాద్ శాసనసభ సభ్యుడు రాష్ట్ర బిసిరవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ శ్రీ స్వామివారికి కోడను కట్టి పంచామృత రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పుష్పాల చేత పుష్పార్చన నిర్వహించి మాల విరమణ కార్యక్రమంలో నక్షత్ర దీక్ష స్వాములతో మంత్రివర్యులు శ్రీ వీరభద్ర స్వామి వారి కొండపైకి కాలినడకన ఎక్కి స్వామి వారి ఆత్మలింగం ని దర్శించి జ్యోతి ఇరుముడిని సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు అనంతరం నక్షత్ర దీక్ష గురు స్వామి మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో మాల విరమణ కార్యక్రమంలో పాల్గొని నక్షత్ర దీక్ష స్వాములకు మరియు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని ఆయన కోరారు అదేవిధంగా కొత్తకొండ దేవస్థానం గుట్ట పైకి భక్తులు వెళ్లేందుకు రోడ్డు మార్గాన్ని కి కృషి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానానికి రప్పిస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే అల్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయిల్ పెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్ ప్రముఖులు వెలిచాల రాజేందర్ రావు ఓడితెల ప్రణవ్ భూమ శ్రీరామ్ చక్రవర్తి కర్ణ కంటి మంజుల రెడ్డి పల్లి మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## కామారెడ్డి టీజేఏ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎన్ యు జె(ఐ)కి అనుబంధంగా ఉన్న తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మరియు కామారెడ్డి జిల్లా సర్వ సభ్య సమావేశం ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో జరిగింది. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా సడక్ సునీల్(కామారెడ్డి), వర్కింగ్ ప్రెసిడెంట్ గర్దాస్ శేఖర్(కామారెడ్డి), గౌరవ అధ్యక్షులుగా మంచి రవీందర్(బిచ్కుంద), ఉపాధ్యక్షులుగా ఈ.వెంకటేశ్వర్లు (కామారెడ్డి), వి.శ్రీనివాస్ రావు(ఎల్లారెడ్డి), గోజె అమృత్ రావు(ఎల్లారెడ్డి), ప్రధాన కార్యదర్శిగా సిద్దిరాములు (కామారెడ్డి), కార్య నిర్వహణ కార్యదర్శిగా మోహన్(బాన్సువాడ), కార్యదర్శిగా పాండురంగారావు(బిచ్కుంద), ఉప కార్యదర్శులుగా మహమ్మద్ షరీఫ్(నిజాంసాగర్), లక్ష్మణ్ పటేల్ (బిచ్కుంద), ప్రచార కార్యదర్శిగా సాయిలు(కామారెడ్డి), జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాజేందర్ రావు(కామారెడ్డి), సుందర్ (కామారెడ్డి), లచ్చుల సత్యం(కామారెడ్డి), అరవింద్(ఎల్లారెడ్డి), సాయి ప్రసాద్(పిట్లం), వెంకట్(జుక్కల్) లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు ప్రకటించారు.

## రాజకీయ నాయకుల ఎదుగుదలకు జర్నలిస్టులు వారదులు

### కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాజకీయ నాయకుల ఎదుగుదలకు జర్నలిస్టులు వారదులని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) రాష్ట్ర కార్యవర్గం, కామారెడ్డి జిల్లా సర్వ సభ్య సమావేశం టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు చేసే ప్రతి మంచిని ప్రజల్లోకి తీసుకొని పోవాలంటే జర్నలిస్టులు అవసరం అన్నారు. సమాజ సేవ చేయడంలో జర్నలిస్టులు ముందుంటారని అందుకే సమాజంలో 4వ స్తంభం జర్నలిస్టులని గుర్తు చేశారు. కామారెడ్డి ప్రాంత జర్నలిస్టులకు తన సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. జర్నలిస్టులు అన్ని రాజకీయ పార్టీలకు సమానంగా చూడాలని సూచించారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు సరైంది కాదన్నారు. టీజేఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఏ కృషి చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇప్పించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం జర్నలిస్ట్ సొసైటీలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే ప్రయత్నంలో ఉందని కాబట్టి జిల్లా, మండల స్థాయిలో సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు తన మొబైల్ ఎప్పుడు ఆన్‌లో ఉంటుందన్నారు. ఏ సమస్య వచ్చినా ఒక్క మెసేజ్ పెట్టాలన్నారు. ఎన్ యు జె(ఐ) కార్యదర్శి రాజేందర్ నాథ్ మాట్లాడుతూ టీజేఏ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ఎన్ యు జె(ఐ)పని చేస్తుందన్నారు. జర్నలిస్ట్ ల రైల్వే 50శాతం రైల్వే పాస్ ల కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు మాట్లాడుతూ..టీజేఏ ఆధ్వర్యంలో 300మంది జర్నలిస్టులకు హైదరాబాద్ లో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించమన్నారు. ఆ ఇన్సూరెన్స్ ను ఎంపీ. ఈటెల రాజేందర్ చేతుల మీదుగా, టీజేఏ రాష్ట్రకార్యాలయంలో పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. టీజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం మాట్లాడుతూ%ా%కామారెడ్డి జిల్లాలోని టీజేఏ జర్నలిస్ట్ సభ్యులకు కూడా త్వరలో ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తాం అన్నారు. అలాగే అక్రిడిటేషన్ ల విషయంలో ఇటీవల హైకోర్టు ఇచ్చిన ఇచ్చిన ఆదేశాల మేరకు అర్హులందరికీ అక్రిడిటేషన్ లు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. చిన్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇస్తుందని, దానికి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటనల డబ్బులు సైతం త్వరితంగా అందిస్తే చిన్న పత్రికలు మనుగడ సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ యు జె (ఐ)సభ్యులు డాక్టర్ షేక్ హసీనా, రాజలింగం, టీజేఏ ఉపాధ్యక్షులు ఖాసీం , కోశాధికారి ఖలీల్ అహ్మద్, అర్గనైజింగ్ కార్యదర్శి గౌరీ, సంపత్, రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన జర్నలిస్టులు పాల్గొన్నారు. సమావేశంలో కామారెడ్డి జిల్లా టీజేఏ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## వర్షంలో కూడా ఆగని అన్నదాన కార్యక్రమం

### దాతల సహకారంతో 1225రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1225 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మిగణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు భక్తులకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ పసుల శ్రీనివాస్ నంది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేముల పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ అధ్యక్షులు వకులాభారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకులాభరణం శ్రీనివాస్ మాజీ సర్పంచులు సోదినేని కర్ణాకర్ సామ తిరుపతిరెడ్డి జైపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం ఎస్సీ సెల్ అధ్యక్షులు రొండి రాజు బిసి సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం ఎస్టీ సెల్ అధ్యక్షులు మానుపాటి పరశురాం బత్తిని ఎల్లాగౌడ్ సోషల్ మీడియా చిలుక ప్రభాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ సురేష్ జాగరి సురేష్ శంకర్ హరినందన్ రెడ్డి రామ్ రెడ్డి శ్రీనివాస్ చింతకోటి రాజు రణధీర్ సంపత్ శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రజలు అత్యవసరం అనుకుంటే తప్ప బయటకు రాకూడదు

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



అధిక వర్షాల ప్రభావం జిల్లాలో కొనసాగుతున్నందున జిల్లాలోని ప్రజలు అత్యవసరం అనుకుంటే తప్ప బయటకు రాకూడదని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. జిల్లాలో వరుసగా కురుస్తున్న వర్షాల ప్రభావం వలన అక్కడక్కడ రహదారులు దెబ్బతిన్నాయని ప్రజలు ఇబ్బంది పడతారని అన్నారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, కుంటలు తదితర అన్ని రకాలుగా నీటి వనరులు పూర్తిగా నిండి ఉన్నాయని ప్రజలు అత్యవసరం అనుకుంటే తప్ప బయటకు రావద్దని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలోని లో లెవెల్ వంతెనలు, కాజ్వేలను పరిశీలించి వాటి పైనుంచి నీరు ప్రవహించే వాటి వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనదారులు ప్రయాణించకుండా పోలీస్ శాఖ వారు గడ్డి బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులతో పాటు గ్రామాల రహదారులలో కూడా నిఘా ఉంచాలని అన్నారు. మత్స్యకారులు, యువకులు చేపలు పట్టడానికి చెరువులు వాగులు, వంకలు వద్దకు వెళ్ళరాదని, చిన్నారులు ఈత కొట్టడానికి నీటి వనరుల వద్దకు వెల్లరాదని సూచించారు. రైతులు ప్రమాదకరమైన వాగులు, వంకలు దాటి పొలాల వైపు వెళ్ళరాదని, పశువుల కాపర్లు కూడా పశువులను తీసుకొని బయటకు వెళ్ళరాదని సూచించారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి పరిసరాల్లోకి వెళ్లరాదని, పాత భవనాల వద్దకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో ప్రజలకు సూచించారు.

## మత్తడి దూకుతున్న బిబిపేట్ పెద్ద చెరువు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు బిబిపేట గ్రామంలో లోనీ సుమారు 700 ఎకరాలగల పెద్ద చెరువు సోమవారం ఉదయం మత్తడి దూకింది. చెరువు నీటితో చుట్టుపక్కల ఏడు గ్రామాల రైతులు సాగునీరు పెద్ద చెరువు లోకి ఎడ్ల కట్ట వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సుమారు ఈ చెరువు 24 గంటల్లో నిండడంతో ఇది రెండోసారి గతంలో ఒకసారి 24 గంటల్లో నిండింది మళ్లీ ఇప్పుడే నిన్న నుంచి ఈరోజు వరకు చెరువు మత్తడి దుంకుతుంది. మండల ప్రజలకు పోలీస్ వారు మరియు అధికారులు బావుల వద్ద చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని ప్రయాణం చేసే వాళ్ళు వరద ప్రవాహం ఉన్నచోట వెళ్ళవద్దని మండల ప్రజలకు తెలియజేశారు.

# దేవరకొండ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**నూతన కమిటీ ఎన్నికను ప్రకటించిన దేవరకొండ బ్రాహ్మణ సంఘం సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక సోమవారం స్థానిక కోదండ రామాలయంలో నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలకు సమన్వయకర్తగా వైద్యుల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా దేవరకొండ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులుగా సురభి కృష్ణమూర్తి శర్మ ,అధ్యక్షులుగా కుర్మేటిరవి ప్రసాద్ శర్మ, ప్రచార కార్యదర్శిగా ఉప్పల శ్రీనివాస్ శర్మ, కార్యదర్శి గాదె కిషోర్ శర్మ, కోశాధికారిగా కుర్మేటి రవి ప్రసాద్ శర్మ, సహాయ కోశాధికారిగా మార్చాల శ్రీనివాస శర్మ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా గార్లపాటి భాస్కర శర్మ ,ఉపాధ్యక్షులుగా బహుగానం చంద్రశేఖర శర్మ, బద్దు సాయి విశ్వనాథ్ శర్మ, సహాయ కార్యదర్శులుగా చక్రవర్తుల వెంకటాచార్యులు, తో పాటు గౌరం సతీష్ శర్మ, ప్రచార కార్యదర్శిగా గంప శశి కుమార్ శర్మ, చింతలపల్లి అభి శర్మ, సాంస్కృతిక కార్యదర్శిగా ఘంటసాల సుబ్రహ్మణ్యం శర్మ, గౌరవం జయప్రకాష్ శర్మ, మీడియా ఇన్చార్జులుగా గాదె, గిరిధర్ రావు, ఈటూరి రజినీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల శ్రీకాంత్ శర్మల తో పాటు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు వైద్యుల కృష్ణమూర్తి తెలిపారు. ఈ కమిటీ వైద్యుల సంక్షేమం సమస్యలను పరిష్కరించేందుకు పనిచేస్తుందని ఆయన తెలిపారు.

# నేతన్నల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది





నీలగిరి వార్త చండూరు ప్రతినిధి:

నేతన్నలపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, చండూరు మాజీ సర్పంచి కోడి గిరి బాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నకు చేయూత కింద రూ.90 కోట్ల నిధులు విడుదల చేసిన సందర్భంగా సోమవారం చండూరు చౌరస్తాలో ఏర్పాటుచేసిన కృతజ్ఞత కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. చేనేతల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మరిన్ని పథకాలు, ప్రయోజనాలు చేకూరనున్నాయని వారు తెలిపారు. పార్టీలకతీతంగా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ, సిపిఎస్ గౌరవ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీను, మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, ఏలె చంద్రశేఖర్, సంగెపు శ్రీను, పున్న బిక్షమయ్య, రాపోలు వెంకటేశం, జూలూరు వెంకటేశం, పులిపాటి గోపయ్య, ఏలె సుధాకర్, కర్నాటి సద్గురు, చిట్టిపోలు అంజయ్య, గుంటి శ్రీను, గుర్రం అంజయ్య, సంగెపు మల్లేష్, గుండు సంతోష్, రావిరాల రాజు, రాఘవేంద్ర, కర్నాటి యాదయ్య, నగేష్, శ్రీనివాస్,వెంకటేశం భాస్కర్, విజయ్, రవి వెంకన్న, రాజు రవి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం

**గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.**

**జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. కే. నారాయణ రెడ్డి,ఐ.పి.ఎస్. మాట్లాడుతూ పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని , ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాల ఏర్పాటు సమాచారం ఆన్లైన్ లో పొందుపరిచి పోలీసుస్టేషన్ల లో సమాచారం ఇవ్వాలని అందుకోసం తమ తమ కంప్యూటర్ లు , మొబైల్ ఫోన్స్ నందు ఆన్లైన్ అప్లై చేసుకోవాలి అని అన్నారు. గణేష్ మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి నిమిత్తం పోలీస్ పెట్రోల్ టి ఎస్ పోలీస్ గవర్నమెంట్ ఇన్ ఇండెక్ హైమ్ ఈ లింకు ద్వారా సంప్రదించగలరు అని తెలిపినారు. వినాయక మండపాల నిర్వాహకులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది.

- మండపం ఏర్పాటు చేసే సమయం లో షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించి పలు జాగ్రతలు పాటించాలి.
- గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి మరియు తమ పరిధిలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ లు కల్గి ఉండాలి.
- మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు.
- గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను.
- గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.
- నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపాలలో పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.
- మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.
- సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డైల్ 100 కి కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ లి8712670056 సమాచారం అందించాలని సూచించారు.


# రెండు విలక్షణ పుస్తకాలు.. రెండు లక్ష్యాలు

**అఖండ జ్ఞానజ్యోతి గెంటేల బయోగ్రఫీ!**

**చదువులమ్మ ఒడిలో... జ్ఞానకాలం!!**

**కళాశాల చరిత్రలో సరికొత్త ప్రయోగం!**

**అపూర్వ సమ్మేళనంలో 8న ఆవిష్కరణ!!**







ఖమ్మం, సెప్టెంబర్2:

ఈనెల 8న జరిగే యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో విలక్షణమైన రెండు పుస్తకాలను ఆవిష్కరించడం జరుగుతుంది. రెండు పుస్తకాలు పూర్వ విద్యార్థుల చరిత్రలో సరికొత్త ప్రయోగం అని చెప్పవచ్చును. సరికొత్త ఆలోచనల ఆవిష్కరణగా ఈ రెండు పుస్తకాలు మన ముందు ఉంటాయి. ఈరెండుపుస్తకాలు రెండు ప్రయోజనాలుతో ఉండనున్నాయి.

**అఖండ జ్ఞానజ్యోతి గెంటేల బయోగ్రఫీ!**

ఈయనే యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల భూరి విరాళదాత. 1956లోనే లక్షరూపాయలు విరాళం అందజేయడం ద్వారా యస్ఆర్ %డ%బిజీయన్ఆర్ కళాశాల ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. ఆనాడు సేకరించిన 69 ఎకరాల భూమి నేడు ఖమ్మం పట్టణం నడిబొడ్డున ఉండివందల కోట్లు రూపాయల భూమి ప్రభుత్వరంగ సంస్థలకు ఉపయోగపడుతుంది. విద్యాసౌకర్యాలు విస్తరించని ఆరోజుల్లో ఆయన ఇచ్చిన విరాళం ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలలో విద్యావ్యాప్తికి తోడ్పడింది. అలాంటి గొప్ప వ్యక్తి దివంగతుడై 65ఏళ్ళు అవుతుంది.ఇంతకీ ఆయన చరిత్రను భవిష్యత్తు తరాలకు పదిల పరచాలని భావించడంలోనే గొప్ప లక్ష్యం దాగివుంది. ఖమ్మంజిల్లాలో విద్యా విప్లవంకు కారణం అయిన యస్ఆర్ %డ% బిజీ యన్ ఆర్ కళాశాల ఏర్పాటులో కీలక భూమిక పోషించిన గెంటేల నారాయణరావుకు కృతజ్ఞతలు తెలుపుకోవడం కళాశాల పూర్వ విద్యార్థుల వినయపూర్వక లక్ష్యం!అందులో భాగమే,"అఖండ జ్ఞానజ్యోతి గెంటేల నారాయణరావు"పుస్తకం. ప్రముఖ రచయిత యన్.తిర్మల్ పూర్వ విద్యార్థి మిత్రులుతో కలిసి శోదించిన చరిత్రనే ఈపుస్తకం. మరో వందేళ్ళు గెంటేల నారాయణరావుకు అక్షర జీవంపోయటమే ఈపుస్తకం లక్ష్యం! అరవై పేజీలతో గెంటేల నారాయణరావు పుస్తకంకు అందమైన ముఖచిత్రం ప్రముఖ చిత్రకారుడు కూరెళ్ళ గీశారు. అచ్చులో రావడానికి కళాశాల పూర్వ విద్యార్థి నేదునూరి నర్సింహారావు సహకరించారు. 60పేజీలు ఈపుస్తకం ఆనాటి వాతావరణం, చరిత్రతో మేళవించి రాయడమే కాకుండా ఆయన జీవితం గమనాన్ని తెలిపే ఆనాటిచిత్రాలు సేకరించి అచ్చులో అందివ్వడం జరుగుతుంది. ఆయనకాలంలో జీవించిన కొందరు ఇంటర్వ్యూలు, బందువుల నుంచి, పాలి వారినుంచి సేకరించిన సమాచారం ప్రోది చేసి ఆయన జీవితం అక్షరీకరించడం జరిగింది. గెంటేల నారాయణరావు జీవిత చరిత్ర ఆదునిక ప్రభుత్వాలకు సైతం విద్యా ప్రాదాన్యతను గుర్తింపు చేసేదిగా ఉంది.మానవవనరును బలోపేతం చేసే విద్యా వికాసం ప్రాదాన్యత గుర్తింప జేస్తుంది.

**చదువులమ్మ ఒడిలో...జ్ఞాప"కాలం"!!**

ఈపుస్తకం ఓ విలక్షణమైన ఆలోచనగా చెప్పుకోవచ్చు. గత70ఏళ్ళ యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పోక డలను, అబివృద్ధిని, ఉద్యమాలు, ఆలోచనల సంఘర్షణను, అద్భుతం అయిన ఆవిష్కరణగా ఒక నాటి పూర్వ విద్యార్థుల మాటల్లో అనుభూతి కలుగుతుంది. ఒకరకంగా కళాశాల పూర్వ చరిత్రను కొంత ఈపుస్తకం ఆవిష్కరిస్తుంది. అంతే కాదు నాటి తరాలు, నేటితరాల ఆలోచనలు మధ్య ఉన్న తేడాలను, ఆదర్శాలను, రాజకీయాలను పట్టిచూపుతుంది. 37మందికళాశాల పూర్వ విద్యార్థుల అనుభూతి, జ్ఞాపకాలు ఈపుస్తకం రికార్డు చేసింది. అందినమేరకు కళాశాల విద్యార్థుల గ్రూపు పోటోలు, ముఖ్యమైన సంఘటనల సమాహారం ఈ పుస్తకం.ఇది ఒకరకంగా నూతన ప్రయోగం అని చెప్పవచ్చును. సమాజంలో తరిగి పోతున్న మానవీయ విలువలు వెన్ను తట్టి లేపే ఈపుస్తకం చదువుతుంటే ఆనాటి అనుభూతి, జ్ఞాపకాలు వెల్లువ మనలను ఆసాంతం తడిపేస్తుంది. ఆనాటి సంఘటనలు సమాహారం! ఆనాటి విలువలు ప్రోది!! సరికొత్త ఆలోచనలకు మార్గ దర్శకం ఈపుస్తకం!!!. 120పేజీలు, అందమైన ముఖచిత్రంతో రూపు దిద్దుకున్న "చదువులమ్మ ఒడిలో... జ్ఞాప"కాలం"!! నిజంగా విలక్షణ ప్రమాణాలతో రూపుదిద్దుకున్నది. సంపాదకవర్గం పుస్తకం కూర్పు కోసం ఏర్పడినప్పటికీ చెప్పిన అబిప్రాయం చెడకుండా ఎడిటింగ్ చేసి అందించిన తీరు అద్భుతం!! పుస్తకం చదువుతుంటే అనుభూతి, జ్ఞాపకాలు మనలను వెన్నాడుతుంటాయి. మరోమారు మనలను కళాశాల ప్రాంగణంలో నిలబెడతాయి. సామాజిక విప్లవం కోసం కళాశాల విద్యార్థులు పడ్డ తపన కళ్ళకు కడుతుంది. ఒకరకంగా పాక్షికంగానైనా కళాశాల విద్యార్థుల ఉద్యమాలు, విద్యా చరిత్రను స్థిరీకరించే ప్రయత్నం కనబడుతోంది. సెప్టెంబర్ 8న ఆవిష్కరణ జరుపుకుంటున్న ఈరెండు పుస్తకాలు ఆవిష్కరణ అనంతరం కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సభ్యులకు అందించబడతాయి. ఏది ఏమైనా వినూత్న మైలు రాళ్ళు పాతుతూ, విలక్షణమైన రెండు పుస్తకాలు ఈసందర్భంగా అందించబడతాయి. యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యాన్ని పెంచే దిశగా రెండు విలక్షణ మైన పుస్తకాలు ఆవిష్కరణ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో జరుగుతుంది. ఈరెండు పుస్తకాలు పూర్వ విద్యార్థుల సంఘం అపూర్వ ప్రయోగం ఫలితంగా రూపుదిద్దుకున్న విషయం స్పష్టం కానుంది. రెండు విలక్షణ ప్రయోగంతో కూడుకున్న పుస్తకాలు కోసం సెప్టెంబర్ 8 వరకు వేచిచూద్దాం. అక్షరాశేఖంతో పులకించి పోదాం.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి**

**వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక స్థానం**

**కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు**

**నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు**



దేవరకొండ నీలగిరి వార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని సోమవారం ఎమ్మెల్యే మార్కెట్ యార్డ్ క్యాంప్ కార్యాలయంలో దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్రెడ్డివర్ధంతిని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు . ఈ సందర్భంగా పిసిసి కార్యదర్శి కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంస్కరణలకు ఆజ్యం పోసిన రాజశేఖర్ రెడ్డిని తెతెలుగు రాష్ట్రాల ప్రజలు మరిచిపోరని తెలిపారు. ఆయన మరణం జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరణించారని అం తటి ప్రజాదారణ కలిగిన గొప్ప నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి నేటికీ అవి కొనసాగుతున్నాయి అంటే రాజశేఖర్ రెడ్డి యొక్క కృషి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి .యూనస్ , పున్న వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు పొన్నబోయిన భూదేవి సైదులు చిత్రం శ్రీవాణి ప్రదీప్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ కొండ మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, గాజుల మురళి, తస్కినా సుల్తానా,తౌఫిక్, ఇలియాస్, మోహిన్ పాషా, బత్తుల అమర్ , నవీద్ ప్రసాద్ , వినోద్ , కైసర్, రాజేష్, యాదయ్య గుర్రం నిరంజన్, లక్ష్మీపతి, కాజా, శ్రీనివాస చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ అత్యధిక సభ్యత్వాలు చేయాలి

**జిల్లాలోని డిండి మండలం సభ్యత్వాలలో ముందు వరుసలో నిలపాలి**

**స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా బిజెపి నాయకులు సిద్ధంగా ఉండాలి**

**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలి**

**సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15 వరకు సభ్యత నమోదు**

**పార్టీ శ్రేణులు కార్యకర్తలు సభ్యత్వ నమోదులో సైనికుల వలె పని చేయాలి**

**అకాలవర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజలకు సేవలు అందించడం కోసంపార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ**

డిండి దేవరకొండ నీలగిరి వార్త



భారతీయ జనతా పార్టీ డిండి మండల సభ్యత్వ నమోదు కార్యశాల సమావేశంను కందుకూరు గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిలుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి. కృష్ణలు హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి డిండి మండలంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలన్నారు.బీజేపి సభ్యత్వలను సమిష్టి కృషితో అధిక సంఖ్యలో ప్రతీ బూత్ లో 200వందలకు పైగా సభ్యత్వాలను నమోదు చేసి నల్లగొండ జిల్లాలో డిండి మండలాన్ని మొదటిస్థానం లో నిలపాలని తద్వారా, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపిటిసి, జెట్పీసి, వార్డ్ మెంబర్లుగా గెల్పించుకునేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు .అదేవిదంగా 100 సభ్యత్వాలు చేపించిన వారికే క్రియాశీల సభ్యత్వం వస్తుందని క్రియాశీలక సభ్యత్వం వచ్చిన వారికే పట్టణ, మండల, జిల్లా స్థాయిలో పార్టీ బాధ్యతలు వస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బర్పటి కొండల్, గాయాల రాఘవేంద్ర, కుంభం రామకృష్ణ, సోమిడి రాజు,దండేత్కర్ శ్రీను, సాయి, ఆంజనేయులు, వెంకటేష్,నరేష్, సురేష్, అంజి, శేఖర్, పాల్గొన్నారు.



## మరపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

**మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్: మరపురాని మహానేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ చెంచల శ్రీనివాస్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్ హౌస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పనిచేయాలన్నారు. ప్రజలకు చేరువయ్యే పలు సంక్షేమ పథకాలు ప్రారంభించి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇప్పుడున్న ప్రతి నాయకుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని, అలాంటి పరిపాలన అందించిన ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న నల్ల బెల్లం వాహనాన్ని పట్టుకున్న ఎస్సై



మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 3: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో అక్రమంగా రవాణా చేస్తున్న నల్లబెల్లం వాహనాన్ని పట్టుకున్న పోలీసులు మండల పరిధిలోని గోరంట్ల స్టేజి సమీపంలో సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో మా మిండ్ల మడవ గ్రామానికి చెందిన షేక్ సైదులు తండ్రి మధారు అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా నుండి నాటు సారాయి తయారు చేయుటకు ఉపయోగించే నల్ల బెల్లం (60) బస్తాలు ప్రతిభస్థ 50 కేజీల చొప్పున మొత్తం 30 క్వింటాళ్లు నల్ల బెల్లం ను కలిగిరి మండలం దూదేకుల పెల్లి గ్రామానికి చెందిన కాములూరి బావాజీ తండ్రి అస్సానుల్లా మరియు నాగురి తారిఫ్ తండ్రి లతీకాన్ వలి తో అశోక్ లీలాండ్ వాహనం నెంబర్ %ూూ36జ%9614తో షేక్ సైదులు మామిళ్ల మండపం గ్రామానికి అక్రమంగా రవాణా చేయిస్తుండగా గోరంట్ల స్టేజి సమీపంలో మద్దిరాల ఎస్సై వీరన్న గౌడ్ పక్క సమాచారం మేరకు తన సిబ్బందితో సంయుక్తంగా వెళ్లి అక్రమ రవాణా చేస్తున్న నల్ల బెల్లం మరియు వాహనాన్ని సీజ్ చేసి వారి ముగ్గురిపై సుమోటో కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కొత్తబస్టాండ్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్న జనసేన పార్టీ యువజన నాయకులు**





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ యువజన నాయకులు చిల్ప అజయ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. నిస్వార్థ సేవకు అంకితమైన నాయకులు, ప్రజా సేవకై పార్టీ ని స్థాపించి, అలుపెరుగని పోరాటం చేసి ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేసిన అన్ని స్థానాలలో జనసేన పార్టీ విజయం సాధించిందని అజయ్ అన్నారు. సోమవారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలో జనసేన పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన యువజన నాయకులు మధు, సమీర్, నాగరాజు, సాంబ శివ, అజయ్, కార్తీక్, సంతు, వెంకు, శంకర్, సతీష్,ఉమేష్,నిఖిల్,రాజుతదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేతకు ఘన నివాళులు



నీలగిరి వార్త చండూరు ప్రతినిధి: చండూరు మున్సిపాలిటీ పరిధిలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రజా ప్రతినిధులు నాయకులు స్థానిక సెంటర్లో ఘన నివాళులర్పించారు చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ ఈరోజు ఆరోగ్యశ్రీ, మరియు రైతులకురుణమాఫీలు, వృద్ధాప్యపెన్షన్లు, చేసిన ఘనత వారికే చెల్లిందని వారి స్మారక స్మృతిలో కొనియాడారు, ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు,జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, భూతరాజు వేణు, భీమనపల్లి శేఖర్, మాస కృష్ణ, అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, పన్నాల లింగయ్య,ఐత రాజు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సమగ్ర కులగనన తక్షణమే చేపట్టాలి

**42% రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్: బీసీ కులగనన తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి అదనపు కలెక్టర్ కు మెమొరండం అందజేశారు. అనంతరం చలమల్ల నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ కుల గణన చేసి, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో42% రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తానని, ఆరు నెలల్లో కులగనన పూర్తి చేస్తామని,హామీ ఇచ్చి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా కులగనన చేయడం లేదని అన్నారు. అంతేకాకుండా సర్పంచ్ ఎన్నికలకు షెడ్యూలు ఇచ్చి అధికారులను ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించడం జరిగిందని, బీసీలకు ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి నిలబెట్టుకొవాలని, బీసీల ఓట్లను వేయించుకొని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇలానే చేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాలన్నీ ఏకమై కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జనవరిలో రాహుల్ గాంధీని కలిసి విన్నవించడం కూడా జరిగిందని, ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో జివో నంబర్ 26 తీసుకుని వచ్చి నిధులు కేటాయించారని, అయినప్పటికీ కులగనన గురించి ఏదో సాకులు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని అలానే చేస్తే బీసీ సంఘాలన్నీ ఐక్యతతో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి కులగననను సాధించుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు రాంప్రభు, జిల్లా గౌరవ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్,కార్యదర్శి గొట్టిపర్తి శ్రీకాంత్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, జెంపాల వెంకటేశ్వర్లు, పంతంగి సాలయ్య,దాసరి వెంకన్న యాదవ్, అనంతుల పృధ్వి, కోడి లింగయ్య, మామిడిశెట్టి అంజయ్య, అనంతుల వెంకన్నగౌడ్, రేగట్టే సైదులు,యలగందుల సుదర్శన్, బ్రహ్మం, బంటు నాగేందర్ ముదిరాజ్, పోట్టబత్తుల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో వరద నష్టం పై సమీక్ష జరిపిన సిఎం రేవంత్ రెడ్డి

**పంట నష్టం, పశువులు, ఇండ్లు కోల్పోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి.**





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:- సూర్యాపేట జిల్లాలో వరద నష్టం పై మోతె మండలం నామవరంలో జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డిలతో కలిసి సమీక్ష సమావేశం లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మరియు అధికారులతో సమీక్ష జరిపి జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టం పైన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో 30 సెంటిమీటర్ల అతి భారీ వర్షం పడిందని, అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో వున్నారని అన్నారు. పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారని, ప్రభుత్వం నిరంతరం మంత్రులు,ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామని , ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఖమ్మం,నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష పార్టీ నాయకులు రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరామని తెలిపారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల పరిహారం ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. పశువులు చనిపోతే 50 వేల సాయం చేసదతామని, సూర్యాపేట జిల్లా లో యాదవులు ఎక్కువగా వున్నారని, వర్షాలకు గొర్రెలు కాని మేకలు గాని చనిపోతే 5000/- నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి పదివేల సాయం చేస్తామని చెప్పారు. ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. సూర్యాపేట కలెక్టర్ కు తక్షణ సాయంగా ఐదు కోట్లు విడుదల చేసినట్లు సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్ల కు నిర్ణయాధికారం ఇచ్చామని, అవసరం అయితే వారే సెలవులు ఇస్తారని అన్నారు. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికాలో ఒకాయన ట్విట్టర్ లో పెడుతున్నాడని, ఒకాయన ఫాంహౌస్‌లో ఉన్నాడని, వరద సమయంలో బురద రాజకీయాలు వద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బెయిల్ కోసం 20మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీ వెళ్తారు కానీ వరద బాధితులను పరామర్శించరని విమర్శించారు. మంత్రులంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని, మూడు రోజుల నుంచి నిద్ర లేకుండా తాను సమీక్ష చేస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వరదల సమయంలో కేంద్రం వైపు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్ డి ఆర్ ఎఫ్ ను ప్రారంభించుకుంటున్నామని, జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీ ని ఆహ్వానించామని చెప్పారు. రాష్ట్రంలో ఐదు వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వస్తున్నాయని, తక్షణమే కేంద్రం రెండు వేల కోట్లు కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలని సిఎం అన్నారు.

# ఘనంగా ఎల్ఐసి 68వ వార్షికోత్సవం

**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ**

**ముఖ్య అతిథిని శాలువతో ఘనంగా సన్మానం**

**ఎల్ఐసి నివేదికను సమర్పించిన ఉద్యోగి శంకర్**

**దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలతో వ్యాపారం**

**ప్రజలకు పాలసీదారులకు నమ్మకం సత్వర సేవలు**

**ఏజెంట్ల కృషి ఎల్ఐసి కి మూల స్తంభాలు**

**ఏజెంట్ల అద్భుత పనితీరు ఉద్యోగస్తుల సేవలు**

**ఎల్ఐసి వార్షికోత్సవాన్ని ఘనంగా జరిపిన సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్**







దేవరకొండ నీలగిరి వార్త లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్( ఎల్ఐసి) మనగడ సాధి సాధిస్తుందంటే అది కేవలం ఎల్ఐసి పై ఉన్న నమ్మకమేనని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ అన్నారు. ఎల్ఐసి 68వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమాన్ని దేవరకొండ బ్రాంచ్ లియాఫీఅధ్యక్షులు సపవత్ నిరంజన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఎస్ బి ఎం ఎస్ రాము చౌహాన్ ఏజెంట్లతో ఎల్ఐసి డీవోలు కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రారంభ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కంపెనీలతో పోటీపడుతూ దేశవ్యాప్తంగా బ్రాంచ్ లతోపాటు కోట్లాది రూపాయల వ్యాపారం వేలాది ఏజెంట్లతో సంస్థ ప్రజలకు సేవలందిస్తుందని తెలిపారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ మాట్లాడుతూ నేటి సమాజంలో 68 సంవత్సరాలుగా ఎక్కడ ఇలాంటి అవకతవకలు లేని సంస్థగా ప్రజలకు పాలసీదారులకు సేవలందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ లియాఫీ బ్రాంచ్ అధ్యక్షులు సపోవట్ నిరంజన్, లీయాఫీ ఆల్ ఇండియా నాయకులు గాజుల రాజేష్ ,సౌత్ సెంట్రల్ జోన్ కోశాధికారి బుడిగ వెంకటయ్య ,డివిజన్ నాయకులు, అహమ్మద్ పాషా , గునమోని వెంకటేశ్వర్లు , అనపటి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పల్స శంకరయ్య,కోశాదికారి నోముల రాములుఉపాధ్యక్షులు కె.మకట్ లాల్, బి.సత్య నారాయణ , డి. వెంకట్ రెడ్డి ,ఎల్.యాదయ్య , క్లియా బి.మల్లేశం , కె. పాండు,వి. శ్రీనివాస్,జి రాజు, దేవిశింగ్,పుల్ సింగ్,జానీ,శివలాలు,క్లియ ఏజెంట్స్ ఎం సైదులు,ఏ సురేష్, ఏ.పద్మ,సీతారాం, జ్యోతిబసు, ఎం..వెంకటయ్య ఏఓఐ అధ్యక్షులు కొలుకులపల్లి రమన్, ప్రధాన కార్యదర్శి మలిగిరెడ్డి ,పర్వత్ రెడ్డి, ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి కీర్తి అంతం లేనిది

**రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకుడిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తెలుగు ప్రజలకు తీరంలోటు ఎమ్మెల్యే బిఎల్ఆర్**





నీలగిరి వార్త /సెప్టెంబర్ 2/నల్గొండ జిల్లా ప్రతినిధి : దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డివర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ నందు విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి . పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ లివైఎస్ రాజశేఖర్ రెడ్డి కీర్తి అంతం లేనిది. వారు అందించిన పరిలపాలన, ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి వారు చేసిన సేవలు తరతరాలకు ఆదర్శం అలాంటి గొప్ప నాయకుణ్ణి కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి , తెలుగు ప్రజలకు తీరని లోటు.. వారి స్థానాన్ని ఎవ్వరూ భర్తీ చేయలేరు.. వారికి మా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ తరుపున ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నియామాక పత్రం అందజేత



నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 02: మండలంలోని రాజ్యా తండాకు చెందిన రమావత్ రాజు నాయక్ బీజేపీ ఎస్టి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక నియామక పత్రం ఆ పార్టీ జిల్లా కార్యలయంలో సోమవారం అందజేశారు.

## సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డిఎం హెచ్ ఓ





నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 02: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి పి శ్రీనివాసు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోగులకు అవగాహన కల్పించారు.గ్రామస్థాయి నుంచి ప్రతి పల్లెలో జరం సర్వే విస్తృతంగా నిర్వహించాలని తెలియజేశారు. సీజనల్ జ్వరాల పట్ల అవగాహన కల్పిస్తూ వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ ఇజ్రత్ తరుణ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జలమయమైన కాలనీలను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 02):**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు డివిజన్లోని స్వగృహ ఎంక్లేవ్ పూర్తిగా జలమయం అవ్వడంతో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో ఈఈ రమేష్ బాబు, డిఈ దామోదర్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ ,మరియు కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ సిద్ధుల గుట్టలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

**ఆలయంలో కిక్కిరిసిన భక్తులు పెద్ద ఎత్తున పూజలు**

**స్వామి వారికి అభిషేకాలు హోమాలు**

**అన్నదాన కార్యక్రమాలతో సందడిగా ఆలయ ప్రాంగణం**

**నేటి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యే లు**

**స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి**



**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 2(నీలగిరి వార్త న్యూస్)**
పట్టణంలోని వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జాతర కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. గత రెండు రోజులుగా వెండికొండసిద్దేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడు తోంది రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పట్టణంలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన వెండికొండ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి ఏటా స్వామివారి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయి లక్షలాదిమంది భక్తులు పాల్గొని పూజలు వ్రతాలు హోమాలు ఊరేగింపు కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. శుక్రవారం నుంచి మొదలయ్యి మూడు రోజులపాటు భక్తుల కిటకిటలతో అన్నదాన కార్యక్రమాలతో లక్షలాదిమంది స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోమవారం స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు అభిషేకాలు హోమాలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి లో చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి జాతర శుభాకాంక్షలు తెలియజేశారు స్వామి వారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. శంషాబాద్ పట్టణంలో జరిగే వెండికొండ సిద్ధేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఎంత వైభవంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. అన్నదాన కార్యక్రమాలు లక్షలాది మంది పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం స్వామివారు కోరిన కోరికలు తీర్చే భగవంతుడు అని చుట్టుపక్కల గ్రామాన్ని ఇచ్చే కాకుండా హైదరాబాద్ నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ పంతులు పరమేశ్వరి, ప్రేమ్ రాజ్, దేవేందర్, ప్రదీప్ రెడ్డి, జగ్గీవన్ రెడ్డి, బతుకు శ్రీనివాస్, వంశీ, వీరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, రాహుల్, శ్రీకాంత్ ,పరమేష్ గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# ప్రజావాణి కార్యక్రమంలో 71 ఫిర్యాదులు

**అట్టి ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తాం**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**





**నీలగిరి వార్త /సెప్టెంబర్ 2/**
ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా సమస్య లను సత్వరమే పరిష్కారించాలని,ప్రజావాణికి 71 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలను త్వరగా పరి ష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 71 మంది ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖా స్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 అర్జీలు రాగా భూ సమస్యలు 59, పింఛన్లు 02, ఇతరములు 10 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సం బంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, , ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి అండర్ రైల్వే బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే

**కార్పోరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం తో హుటాహుటిన అక్కడికి వెళ్లి సమస్యను అరేఖపూడి గాంధీ జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికా రులతో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరే టర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా నాలుగు కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ మరియు వరదనీటి కాలువ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినదని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే చేపడుతామని రైల్వే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగినదని, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ వర్షాకా లంలో దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు ఈఈ జికెడి ప్రసాద్ , డిఇ రమేశ్, ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి, యాదగిరి గౌడ్, చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గోపాల్ యాదవ్, రవి యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలాలి

**తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి**

**అంటువ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు**

**పెండింగి పనులు వెంటనే పూర్తి చేయాలి**

**నగరం లోని ఉస్మాన్ సాగర్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ శశాంక్**



**రాజేంద్రనగర్ సెప్టెంబర్2( నీలగిరి వార్త న్యూస్)**
మూసి పరివాహక ప్రాంతం లో ఉన్న లోతట్టు ప్రాం తాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు.రంగారెడ్డి జిల్లా లోని ఉస్మాన్ నగర్ లోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ శశాంక సంబంధిత అధి కారులను ఆదేశించారు.గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ శశాంక ఉస్మాన్ నగర్ లోని లోతట్టు ప్రాం తాలన్నీ అధికారుల తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో మా ట్లాడుతూ ఉస్మాన్ నగర్ లో లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలను తక్షణమే అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మంచి నీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపును నిర్వహించి అంటూ వ్యాధులు ప్రబల కుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. వైద్య బృందాలు అప్రమత్తమై, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో తగు మందులను సిద్ధంగా ఉంచాలని వైద్యధి కారికి ఆదేశించారు.అనంతరం బాలాపూర్ గణేషుని యొక్క ఊరేగింపు జరిగే మార్గాన్ని మరియు అందు కోసం చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించి అక్కడ జరిగే %జజ% రోడ్డు పనులను పరిశీలించారు. పనులను 2 నుండి 3 రోజుల్లోగా పూర్తి చేసి వీధి దీపాలను ఏర్పాటు చేయుటకు మరియు శానిటేషన్ నిర్వహించాలని సూచించడం జరిగింది.కలెక్టర్ వెంట మహేశ్వరం ఎసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, జల్ పల్లి మున్సి పల్ కమిషనర్ వాణిరెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ ఏ ఈ మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన టీచర్లను సస్పెండ్ చేయాలి

**హాస్టల్లో ఘటనలపైసమగ్ర దర్యాప్తు జరిపించాలి**

**రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి**

**కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్**



**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 2(నీలగిరి వార్త న్యూస్)**
కులం పేరుతో దూషించిన ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని కేజీబీవీ లో జరుగుతున్న సం ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పాలమాకుల కేజీబీవీ పాఠశాలలో 7 8 తరగతి చదువుతున్న విద్యార్థులను ఎస్సి ఎస్టీ ల దగ్గర వాసన వస్తది అని కులం పేరుతో అవమానించిన టీచర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని సమగ్ర దర్యాప్తు జరిపించాలని కెవీపీఎస్ రాష్ట్ర కమిటి డిమాండ్ చేసింది .ఈ మేరకు ఆదివారం కేవీపీఎస్ రాష్ట్ర కమి టీ సభ్యులు ఎర్ర వెంకటేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎర్ర వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థినీలు తమ సమస్యలను పలుమార్లు అధికా రులు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లిన తర్వాత తమని ప్రశ్నిస్తున్నారనే ఆక్రోషంతో అదే పాఠశాలలో పిఈటి, మరో టీచర్ ఇద్దరు ఎస్సీ ఎస్టీ విద్యార్థుల దగ్గర వాసన వస్తుంది. వాళ్ళు అపరిశుభ్రంగా ఉం టారు అంటూ కులం పేరుతో అవమానించిన సంఘ టనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో దూషించిన ఇద్దరు టీచర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విద్యాలయాల్లో భావి విద్యార్థులను కులం పేరుతో దూషించేటువంటి చర్యలు సమాజ హితానికి నష్టం చేకూరుస్తాయని చెప్పారు. విద్యాలయాల్లో కులవక్ష పాటించడం దుర్మార్గ చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఈ సంఘటనలపై స్పందిం చాలన్నారు .హాస్టల్లో సుమారు 150 మంది విద్యా ర్థులు కళాశాల విద్యార్థులు మరో 80 మంది చదువు కుంటున్నారని ఆ విద్యార్థులకి బోర్ వాటర్ ఇస్తూ అక్కడి టీచర్లు మాత్రం మినరల్ వాటర్ తాగుతు న్నారని విద్యార్థులకి వాటర్ పడకపోవడంతో సీజనల్ వ్యాధులు సంభవిస్తున్నాయని చెప్పారు. విద్యార్థుల వంట ఉపాధ్యాయులు తినడం లేదని, ప్రత్యేక వంట చేయించుకుని విద్యార్థులకు మాత్రం పురుగుల అన్నం పెడుతున్నారని వాపోయారు.పలుమార్లు పై అధికా రుల దృష్టికి తీసుకెళ్లిన ఏమాత్రం చలనం లేదన్నారు .దళిత గిరిజన విద్యార్థుల ఎడల రాష్ట్ర ప్రభుత్వం వివ క్షపూరిత చర్యలకు మానుకోవాలని అన్నారు. చదువు కుంటున్న పాఠశాలలోవిద్యాలయాల్లో కులవివక్ష అంటరానితనాన్ని పాటించిన వారిని ఎట్టి పరిస్థితు లలో ఉపేక్షించవద్దన్నారు. విద్యార్థులే స్వయంగా రోడ్డుపైకి వచ్చి తమను కుల వివక్ష అంటరానితనంతో వేధిస్తున్నారని ఆవేదన చెందడం బాధాకరం శోచ నీయమన్నారు. ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర దర్యాప్తు జరిపించాలని మరో విద్యాసంస్థలో కులవివక్ష అంటరానితనం నామరూపాలు లేకుండా తొలగిం చాలని వారు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం తమ సంఘం జిల్లా ప్రతినిధి బృందం కలెక్టర్ ను కలిసి విన్నవించిందన్నారు అక్కడి సమస్యలను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అమావాస్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల





**ఎల్బీనగర్ నీలగిరి వార్త( సెప్టెంబరు 02):**
హైదరాబాద్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ, ఆర్య వైశ్య సంఘం మూసారంబాగ్ లోని కృషి కాంప్లెక్స్ టీ జంక్షన్ వద్ద సోమవారం అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది అని అన్నారు.ప్రతి అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు సరాభు లక్ష్మణ్ గుప్త , ప్రధాన కార్యదర్శి కటకం శివ కుమార్ గుప్త కోశాధికారి లింగ ప్రకాశ్ గుప్త, మ్యాడం దయాకర్ గుప్త, నాగభూషణం గుప్త, బెజగం శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా చిరు వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

**ఫుడ్ సేఫ్టీ అధికారి ఉదయ్ కిరణ్ ఆదేశాలు**






**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 2(నీలగిరి వార్తన్యూస్) :**
రంగారెడ్డి జిల్లాలో చిరు వ్యాపారస్తులు తప్పనిసరిగా అనుమతి ద్రోపత్రం ఉండాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఉదయ్ కిరణ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో సోమవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వ్యాపారస్తులు అనగా టిఫిన్ సెంటర్లు ఓటర్లు కిరాణా వ్యాపారస్తులు తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ లైసెన్స్ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు 9492301835 లేదా 9705079576 ఈ నెంబర్లో లైసెన్స్ కొరకు పత్రాలు ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఆఫీసు సంప్రదించాలని లేదా ఆన్లైన్లో స్వతగా అప్లై చేసుకోవాలని ఆయన అన్నారు.

# బ్యాడ్మింటన్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడుగా ఉప్పల



**నీలగిరి వార్త న్యూస్**
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షు డుగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తని నియమిస్తూ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉప్పల శ్రీనివాస్ గుప్తతో పాటు పునటి శ్రీకాంత్ మరియు నరేందర్ స్వామి గార్లను వైస్ ప్రెసిడెంట్గా మరియు ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ భాస్కర్ గారిని మరియు జాయింట్ కార్యదర్శులుగా పిల్లలమర్రి రమేశ్ నాగరాజు మరియు కోశాధికారిగా హర్ష యాదవ్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్గా షేక్ రేష్మ , వేణు కుమార్ సీతల్ మోహం దస్ గార్లను నియమించడం జరిగింది. బ్యాడ్మింటన్ నీ అంతర్జాతీయ స్థాయిలో నిలపెడుతం అని అందరూ అందరం కలిసి కట్టుగా కృషి చేస్తాం అని ఆయన అన్నారు. మరోసారి మేడ్చల్ మల్కాజ్ గిరి బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగాతననియామకానికిసహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.